

ఇదో.. చిత్తు కాగితం...
వైసీపీ మ్యానిఫెస్టోను చించి వేస్తున్న చంద్రబాబునాయుడు





అంగళ్లులో జరిగిన ప్రజాగళం రోడ్‌షోలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు

తమ్ముళ్లూ.. మీసం మెలేయండి

- హాలో తంబళ్లపల్లె.. బైబై ద్వారకనాథరెడ్డి
- వలస పక్షులను తరిమితరిమి కొట్టండి
- వారికి రాజకీయ సన్యాసం చేసే బాధ్యత మీదే
- కిరణ్‌కుమార్‌రెడ్డి అనుభవం దగ్గర పాపాల పెద్దిరెడ్డి ఓ బచ్చా
- నీళ్ళు రాలేదని అడిగినందుకు ఎమ్మెల్యే భార్య సాక్షిగా వైసీపీ గుండాలు గర్భిణిపై దాడి చేశారు
- అంగళ్లు రోడ్‌షోలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు

ములకలచెరువు/కురబలకోట, మే 5: హలో తంబళ్లపల్లె.. బైబై ద్వారకనాథరెడ్డి... రోషం ఉన్న తంబళ్లపల్లె తమ్ముళ్లూ మీసం మెలేసి వలస పక్షులను తరిమి తరిమి కొట్టాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం కురబలకోట మండలం అంగళ్లులో జరిగిన రోడ్‌షోలో ఆయన మాట్లాడుతూ మీ జోలికి మేం రాము.. మా జోలికి వస్తే వదిలి పెట్టమని నిరూపించాలన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి అనుభవం ముందు పాపాల పెద్దిరెడ్డి ఓ బచ్చా అన్నారు. పదవుల కోసం కాళ్ల దగ్గర కూర్చునే బచ్చా పెద్దిరెడ్డి అన్నారు. మా ఊరికి నీళ్ల రాలేదని అడిగినందుకు ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి భార్య సాక్షిగా నిండు గర్భిణిపై వైసీపీ గూండాలు దాడి చేశారన్నారు. నిండు గర్భిణిని కొడితే సిగ్గు, బాధ అనిపించలేదా మీకు అని ప్రశ్నించారు. 600మంది నా తమ్ముళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారన్నారు. నేను తొమ్మిదేళ్ల ముఖ్యమంత్రిని, కిరణ్‌కుమార్‌రెడ్డి మూడున్నర సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేశారు హుందాతనం అంటే మమ్మల్ని చూసి పాపాల పెద్దిరెడ్డి నేర్చుకోవాలన్నారు. నేను కన్నెర్రజేసి ఉంటే ఈ అంగళ్లకు వచ్చే వాడివా నువ్వు... పుంగనూరులో ఉండే వాడివా నువ్వు... మాకు రోషం లేదా...నీ కొమ్ములు విరుస్తా.. నీ కొవ్వు తగ్గిస్తాం ఖబడ్దార్ జాగ్రత్తగా ఉండమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రాష్ట్రం మీ అబ్బ జాగీరా...నువ్వు పుంగనూరులో... నీ తమ్ముడు వలస పక్షి తంబళ్లపల్లెలో... నీ కొడుకు ఎంపీ కావాలి...ముగ్గురూ కలిసి దోచుకుంటున్నారని అన్నారు. వీటిపై అడిగితే దాడులు చేస్తారా... నేను ములకలచెరువుకు వచ్చాను....పెద్దిరెడ్డి దోపిడీ చూశాను... అంగళ్ల మీదుగా పూతలపట్టుకు వెళుతుంటే ఇక్కడికి రాకూడదంట.. 45ఏళ్లుగా అంగళ్ల మీదుగా వెళుతున్నా... ఇప్పుడు కూడా సవాల్ విసురుతున్నా...అంగళ్లకు వస్తానే ఉంటాను...అడ్డం వస్తే సైకిల్‌తో తొక్కించుకుంటూ పోతానని పెద్దిరెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్ద పెద్ద వాళ్ల రాజకీయం చేసిన ప్రాంతం ఇది...కలిచెర్ల..గట్టు ఫ్యామిలీలతో కంపేర్ చేసుకుంటే నీవు ఎంత అని ప్రశ్నించారు. తమ్ముళ్ల మీకు కోపం లేదా రోషం లేదా బానిసలుగా బతకాలని అనుకుంటున్నారా.. మీ భవిష్యత్తును వీరు నాశనం చేస్తారన్నారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన నేను వస్తేనే నా మీద, నా తమ్ముళ్ల మీద తప్పుడు కేసులు పెట్టారన్నారు. నాకే ఇక్కడికి రావడానికి అడ్డంకులు సృష్టించారని, ఈ ఆంబోతులు మిమ్మల్ని బతకనిస్తారా.. బడుగు, బలహీనులు ఈ దుర్మార్గుల చేతుల్లో బలైపోవాల్సిందే అన్నారు. ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయ నిర్ణేతలు ప్రజలే అని.. ఇక మిగిలింది ఏడు రోజులేనని మీ ఓటుతో వీరికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

హంద్రీ-నీవా జలాలతో చెరువులను నింపుతాం

తంబళ్లపల్లె అభ్యర్థి జయచంద్రారెడ్డి కోరిన విధంగా హంద్రీ-నీవా ద్వారా పోలవరం నీళ్లు తీసుకొచ్చి తంబళ్లపల్లె నియోజకవర్గంలోని అన్ని చెరువులను నింపే బాధ్యతను తీసుకుంటానని చంద్రబాబు అన్నారు. మల్బరీ, పట్టు, కూరగాయలు, పండ్లు, పూలు పండిస్తారన్నారు. దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తంబళ్లపల్లెకు ప్రత్యేకమైన ప్రణాళిక ఇచ్చి ఆగ్రో ప్రాసెసింగ్, ఫ్రూట్ జ్యూస్, పల్ప్ ఇండస్ట్రీలు, రెండు ఐసీఐసీ ఇండస్ట్రియల్ పార్కులు పెట్టేందుకు కృషి చేస్తానన్నారు. పరిశ్రమలు పెట్టి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానన్నారు. రాజంపేట పార్లమెంటు అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లె అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డిలను భారీ మెజార్టీతో గెలించాలని చంద్రబాబు కోరారు. కార్యక్రమంలో తంబళ్లపల్లె నియోజకవర్గ ప్రచార సమన్వయకర్త సీడు మల్లికార్జుననాయుడు, రాష్ట్ర కార్యదర్శి పర్వీన్‌తాజ్, నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పోతుల సాయినాథ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు సురేంద్రయాదవ్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సూరి, మండల పార్టీ అధ్యక్షుడు పాలగిరి సిద్ధా, వైజీ సురేంద్రయాదవ్, బిల్డర్ రమణ, నారాయణస్వామిరెడ్డి, ఆనందరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు కువైట్ శంకర్, నేతలు కుడుం శ్రీనివాసులు, చెన్నకిష్టా, కేశవులు, ముత్తుకూరు మౌళా, పార్లమెంటరీ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అయూబ్‌బాషా, నజీబ్, శ్రీనాథ్‌రెడ్డి, డిఆర్ వెంకటరమణారెడ్డి, శంకర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల తీరుపై మండిపడ్డ చంద్రబాబు

అంగళ్లులో జరిగే రోడ్‌షోలో పోలీసుల తీరుపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మండిపడ్డారు. పోలీసులు మంచి లోకేషన్‌లో కూడా మీటింగు పెట్టనీయడం లేదు...అన్ని గుర్తు పెట్టుకుంటాను...ప్రజాస్వామ్యం అంటే తమాషా కాదు...అన్ని రాజకీయ పార్టీలకు సరైన అవకాశాలు ఇవ్వాలి...ఇంకా ఏకపక్షంగా ఉంటే...నేను కూడా మిమ్మల్ని ఏకపక్షంగా డీల్ చేస్తా... ఒళ్లు దగ్గర పెట్టుకోండి అందరూ కూడా అని పోలీసులను ఉద్దేశించి మాట్లాడారు.

సమస్యలపై ప్రశ్నిస్తే గర్భిణిపై దాడి చేస్తారా..

- ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి

తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యపై ప్రశ్నిస్తే గర్భిణిపై వైసీపీ నేతలు దాడి చేసి గాయపరచడం అన్యాయమని మాజీ సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం అంగళ్లులో ప్రజాగళం ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, కేసులతో ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో దోచుకోవడానికే పనిచేశారని, వీటి నుంచి విముక్తి పొందాలంటే వైసీపీని సాగనంపాలన్నారు.









మన సంపదను దోచుకుంటున్నారు..

- తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి



తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి మాట్లాడుతూ బయటి నుంచి వచ్చిన వ్యక్తులు భూకబ్జాలు, ఇసుక దోపిడీకి పాల్పడి మన సంపదను దోచుకుంటున్నారని ఆరోపించారు. బ్రిటీష్ పాలన కంటే అధ్వాన్నంగా పాలన కొనసాగిస్తున్నారని, పెద్దిరెడ్డి పాలనలో రక్షణ కరువైందని ఆరోపించారు. మల్లయ్యకొండలో పోలీసులను అడ్డుపెట్టుకుని శివలింగాన్ని ఏమి చేశారో దేవుడికే తెలియాలన్నారు. తంబళ్లపల్లెలో పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని, ఫుడ్, టమోటా ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని చంద్రబాబును కోరారు. నియోజకవర్గంలో 20 నుంచి 30మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, వారికి గిట్టుబాటు ధరలు కల్పించి ఆదుకోవాలని కోరారు.

మోదీ సభ ఏర్పాట్లపై అధికారుల సమీక్ష

- భద్రతా చర్యలపైనే ప్రధాన దృష్టి

కలికిరి, మే 5: ప్రధాని నరేంద్ర మోదీ కలికిరి సభలో పాల్గొనడానికి కేవలం మూడు రోజుల మాత్రమే వ్యవధి ఉండటంతో ఆదివారం మరోసారి ఉన్నత స్థాయి అధికారులు పలు అంశాలపై సమావేశం నిర్వహించారు. స్థానిక జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో పలువురు ఉన్నత స్థాయి అధికారులు పాల్గొన్నారు. కలెక్టరు అభిషిక్త్ కిశోర్, ఎస్పీజీ అడిషనల్ ఐజీ కృష్ణప్రసాద్ యాదవ్, డీఐజీ విజయారావు, ఎస్పీ కృష్ణారావు, జేసీ ఫర్మాన్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో సమావేశం సుదీర్ఘంగా సాగింది. ప్రధాని పర్యటనలో తీసుకోవలసిన భద్రతా పరమైన అంశాలపై పోలీసు అధికారులు విడిగా మరో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. ఇతరులెవ్వరినీ సమావేశానికి రానివ్వలేదు. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్, వైద్య, సెక్యూరిటీ, అగ్నిమాపక, స్పెషల్ బ్రాంచి, ఎన్ఐజీ, ఇంటిలిజెన్స్, బీఎస్ఎన్ఎల్ తదితర శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు. అయితే చర్చల వివరాలు మాత్రం గోప్యంగా ఉంచారు. అనంతరం కలెక్టరు, ఎస్పీ ఏఐజీల ఆధ్వర్యంలో సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. సభకు ఎంత మేర జనం హాజరవుతారనే విషయంపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, సభా నిర్వహణ కో-ఇన్‌చార్జి కిరణ్ కుమార్, నియోజకవర్గ ఇన్‌చార్జి పోత్తూరి శ్రీకాంత్‌లతో అధికారులు ఆరా తీశారు. ప్రధానితో పాటు మాజీ సీఎంలు చంద్రబాబు నాయుడు, కిరణ్‌కుమార్ రెడ్డి, పవన్ కల్యాణ్ ఇతర నేతలు హాజరవుతున్న నేపథ్యంలో లక్షకు పైబడి ప్రజలు రానున్నారని తెలిపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో పాటు జిల్లాలోని ఎన్డీయే కూటమి అభ్యర్థులు కూడా హాజరవుతున్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రజలకు వసతులు కల్పించాలని నిర్ణయించారు. కాగా వాహనాల పార్కింగ్ స్థలాలను రేపటి లోగా ఖరారు చేయాలని, వాటికి నిర్దిష్ట మార్గాలను నిర్ణయించాలని సూచించారు. కడప, చిత్తూరు ఉమ్మడి జిల్లాల నుంచి ప్రధానంగా హాజరు ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. సభా వేదిక, తదితర పనులన్నీ రేపటిలోగా పూర్తి చేయాలని చెప్పారు.



ముమ్మరంగా జరుగుతున్న హెలీప్యాడ్ నిర్మాణాలు

ప్రధాని రాక కోసం మూడు హెలీప్యాడ్‌లు

ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలికిరిలో జరగనున్న ఎన్డీయే కూటమి ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఆయన రాక కోసం స్థానిక సైనిక్ స్కూలు వెనుక వైపు సభా స్థలానికి చేరుకోవడానికి అనువుగా మూడు హెలీప్యాడ్‌లు సిద్ధం చేస్తున్నారు. ప్రధాని మోదీతో పాటు టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి కూడా రానున్నారు. వీరందరి కోసం మూడు హెలీప్యాడ్‌లు నిర్మిస్తున్నారు. వీటి నిర్మాణం కోసం పెద్ద సంఖ్యలో వాహనాలను మోహరించారు. హిటాచీలు, టిప్పర్లు, డోజర్లు, బుల్‌డోజర్లు, లారీలు వినియోగిస్తున్నారు. హెలీప్యాడ్ నుంచి సభా వేదిక వద్దకు చేరుకోవడానికి 400 మీటర్ల తారు రోడ్డును కూడా ఏర్పాటు చేస్తున్నారు. సభ పూర్తయిన అనంతరం ప్రధాని, ఇతర నాయకులు ఇదే రోడ్డు ద్వారా హెలీప్యాడ్‌లు చేరుకుని అక్కడి నుంచి విజయవాడలో జరిగే రోడ్ షోకు వెళ్లనున్నారు. ప్రధాని బుధవారం మధ్యాహ్నం సరిగ్గా 3.45 గంటలకు హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. 4 గంటలకు సభ ప్రారంభమవుతుంది. సభా వేదిక, ప్రాంగణం, హెలీప్యాడ్‌ల వద్ద ఇప్పటికే భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. చుట్టు పక్కల పొలాలు, ఇతర ప్రాంతాల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నారు. బాంబ్ స్క్వాడ్ తనిఖీలు కూడా మొదలయ్యాయి.



ఏర్పాట్లపై చర్చిస్తున్న అధికారులు

జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ 71.10 శాతం

- అత్యధికంగా రాజంపేటలో 89.59 శాతం
- పలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి

రాయచోటి టౌన్, మే 5: ఎన్నికల విధులకు హాజరు కానున్న ఉద్యోగులు, సిబ్బంది సౌకర్యార్థం రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలో 71.10 శాతం పోలింగ్ ప్రక్రియ జరగగా అత్యధికంగా రాజంపేట నియోజకవర్గంలో 89.59 శాతం పోలింగ్ జరిగింది. జిల్లా వ్యాప్తంగా 14,389 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోగా 10,230 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో రాజంపేటలో 1547 మందికి గానూ 1386 మంది, రైల్వేకోడూరులో 11,04 మందికి గానూ 899 మంది, రాయచోటిలో 2,250 మందికి గానూ 1,894 మంది, తంబళ్లపల్లెలో 1,504 మందికి గానూ 998 మంది, పీలేరులో 2,2434 మందికి గానూ 1,702 మంది, మదనపల్లెలో 2,352 మందికి గానూ 1,906 మంది ఓటు హక్కును వినియోగించుకోగా డిస్ట్రిక్ట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఇతర జిల్లాల్లో ఓటు హక్కు ఉన్న 3,188 మందికి 1,445 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్, రాయచోటి పట్టణంలోని డైట్ కేంద్రంలో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసి అక్కడ జరుగుతున్న ఓటింగ్ సరళిని పరిశీలించారు.

ఉద్యోగులను మభ్యపెట్టేందుకు యత్నం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియలో అధికార పార్టీకి చెందిన నేతలు ఉద్యోగులను, సిబ్బందిని మభ్యపెట్టే ప్రయత్నాలు చేశారు. రాయచోటి డైట్ కేంద్రంలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ సందర్భంగా పోలింగ్ కేంద్రం బయట పలువురు వైసీపీ నేతలు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు డబ్బు ఆశ చూసి ఓటింగ్ వేయించుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. రాయచోటి పట్టణంలోని డైట్ కేంద్రంలో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పోలింగ్ కేంద్రంలోకి జర్నలిస్టులకు అనుమతి లేదంటూ పోలీసులు అడ్డుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న పలువురు ఉద్యోగుల ఓట్లు లేకపోవడంపై ఉద్యోగులు జిల్లా ఎన్నికల అధికారితో పాటు స్థానిక అధికారులను నిలదీశారు. ఈ విషయాన్ని అక్కడున్న కొంత మంది జర్నలిస్టులు వీడియోలు తీయడంతో గమనించిన జిల్లా ఎన్నికల అధికారి పోలీసులను ఆదేశించి జర్నలిస్టులకు లోపలికి ఎవరు అనుమతించారంటూ చెప్పడమే గాకుండా బయటకు పంపించాలని ఆదేశించడంతో జర్నలిస్టులను పోలింగ్ కేంద్రం నుంచి బయటకు పంపించడంపై పలువురు జర్నలిస్టులు ఎన్నికల అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు.

వివాదాస్పదంగా బాక్స్‌ల సీజ్ వ్యవహారం

రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల వ్యవహారం వివాదాస్పదమైంది. 1386 ఓట్లకు గానూ తొమ్మిది బాక్సులుండగా బాక్సులను కుదించి తక్కువ బాక్సుల్లో వేయాలని నిర్ణయించారు. ఈ విషయం ఒక్కసారిగా భగ్గుమంది. ఏజెంటు లేని సమయంలో ఎలా సీజ్ చేసిన బాక్సులను తిరిగి రీఓపెన్ చేస్తారని తెలుగుదేశం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శులు మహేశ్‌నాయుడు, హరిప్రసాద్ తదితరులు దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ విషయమై టీడీపీ నాయకులకు, ఆర్వోకు మధ్య వాగ్వాదం జరిగింది. పట్టణ సీఐ మద్దయ్య ఆచారి అక్కడికి చేరుకుని తెలుగుదేశం నేతలకు సర్దిచెప్పారు. ఆర్వో మోహన్‌రావు విలేకర్లతో మాట్లాడుతూ అతి తక్కువ ఓట్లను ఎక్కువ బాక్సుల్లో ఉంచి ట్రెజరీలో పెట్టడం సాధ్యం కాదని అందువల్ల అధికారుల ముందే ఎన్నికల నిబంధనలకు లోబడి వాటిని కొన్ని బాక్సుల్లోనే వేసి సీజ్ చేసి ట్రెజరీ ఆఫీసులో ఉంచుతామని తెలిపారు.



ఉద్యోగులతో మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్

ఓటర్లకు వైసీపీ నాయకుల డబ్బు పంపిణీ

మదనపల్లె టౌన్, మే 5: మదనపల్లె పట్టణం బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి పోస్టల్ ఓట్ల పోలింగ్ ప్రారంభమైంది. ఈ క్రమంలో స్థానిక బీటీ కళాశాల మైదానానికి వెళ్లే మార్గంలో వైసీపీ నాయకులు మాటువేసి తమకు అనుకూలంగా ఉన్న ఓటర్లను ప్రలోభపెడుతూ ఓటుకు నగదు పంపిణీ చేశారు. ఎన్నికల విధులు కేటాయించబడిన ఉద్యోగులను రహస్యంగా పిలిచి ఓటుకు రూ.2 వేలు చొప్పున పంపిణీ చేశారు. అంతేకాకుండా ఓ వర్గం ఉపాధ్యాయులను ఒకచోట చేర్చి వారిచే కూడా ఓటర్లను ప్రలోభ పెట్టారు. ఇదిలా ఉండగా పోలింగ్ కేంద్రంలోకి వెళుతున్న ఓటర్లను తమ పార్టీకే ఓటు వేయాలని వైసీపీ నాయకులు దండాలు పెడుతూ వేడుకున్నారు. ఈ క్రమంలో వైసీపీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్ భర్త, మరో వైసీపీ నాయకురాలి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఇద్దరు బూతు పురాణాలతో దూషించుకోవడం చూసి ఓటర్లు అసహ్యించుకున్నారు.



పీలేరులో క్యూలో నిల్చున్న ఉద్యోగులు



మదనపల్లెలో డబ్బు పంపిణీ చేస్తున్న వైసీపీ నాయకులు

మహిళల సంక్షేమానికి పెద్దపీట

చిట్వేలి, మే 5: కూటమి అధికారంలోకి రాగానే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి, ముక్కా రిషికారెడ్డి తెలిపారు. ఆదివారం రైల్వేకోడూరు నియోజకవర్గం చిట్వేలి మండలంలోని కేసీ అగ్రహారంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందన్నారు. వైసీపీ ప్రజావ్యతిరేక పాలనకు ప్రజలు ఈ నెల 13న చమరగీతం పాడనున్నారన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలన్నారు. వైసీపీకి ఓటు వేస్తే మన ఆస్తులు కూడా అమ్ముకుని తింటారన్నారు. ఈ సందర్భంగా 50 కుటుంబాలు టీడీపీ లో చేరాయి. మండల టీడీపీ అధ్యక్షుడు కేకే చౌదరి, అగ్రహారం గ్రామస్తులు మురళీ, మాజీ సర్పంచ్ పెంచల్‌రెడ్డి, చిన్నలడ్డు, లారీ సుబ్బరాయుడు, జనసేన నాయకులు మాదాసు నరసింహ, న్యాయవాది బాలాజీ, టీడీపీ ఉపాధ్యక్షుడు వెంకటేష్‌రాజు, గుత్తి నరసింహ, శివరాజు, కాకర్ల నాగార్జున, కోటి, కంచర్ల సుధీర్‌రెడ్డి, రియాజ్‌బాషా, చౌడవరం సురేంద్ర, పొన్నరెడ్డి సతీష్, వెంకటేష్, కరీంషాబీర్, పెంచలయ్య, చంగల్‌రాయుడు, బాలక్రిష్ణయాదవ్, చంద్రమౌళి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కూటమికి భారీ స్పందన

అధికారంలోకి రాగానే అభివృద్ధి పథం

ఓబులవారిపల్లె: మండల కేంద్రం ఓబులవారిపల్లె లో టీడీపీ, బీజేపీ, జనసేన నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, సీనియర్ నాయకులు ఓబిలి ఈశ్వర్‌రెడ్డి, ఓబిలి శ్రీనివాసులురెడ్డి, పొన్నాటి వాసుదేవరెడ్డి, టంగుటూరు జయరామిరెడిల ఆధ్వర్యం లో గడప గడపకు వెళ్లి కూటమి మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే ఓబులవారిపల్లె మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో కూటమి బలపడిపోయిందన్నారు. రైల్వేకోడూరులో జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్, బీజేపీ రాజంపేట పార్లమెంటు అభ్యర్థిగా ఉన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వైసీపీ కార్యకర్తలు, నాయకులు ముక్కా వరలక్ష్మీ, స్థానిక నాయకుల ఆధ్వర్యం లో భారీ గా కూటమి లో చేరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు ఓబిలి ప్రసాద్‌రెడ్డి, జి. వెంకటేశ్వర్‌రాజు, రాష్ట్ర కాపు నాయకులు కల్లా చలపతి, గునిపాటి రాయుడు, ముక్కా రామసుబ్బారెడ్డి, మైనార్టీ నాయకుడు జమీర్‌అక్బర్, ఖాసీమ్, పయ్యావుల కోటేశ్వరరావు, కొట్టే రమణ,, ఉమ్మలరాజు పిచ్చిరాజు, సుబ్బరాజు, రవీంద్రనాయుడు, నాగేంద్రనాయుడు, మహిళా నాయకురాలు దుద్యాల అనితదీప్తి, సయ్యద్ మెహతాజ్‌బేగం, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పెద్ద సింగనమలలో ప్రచారం చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్

చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

రైల్వేకోడూరు: చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టీడీపీ యువ నాయకుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి తెలిపారు. ఆదివారం రైల్వేకోడూరు మండలం లోని వెంకమరాజుపోడు లో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు నియోజకవర్గంలో యువత కూటమి విజయం కోసం ముమ్మరంగా పని చేస్తున్నారన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి అరవశ్రీధర్ గెలిపించేందుకు పని చేస్తున్నారన్నారు. ప్రజలు 13న ఓటు అనే ఆయుధంతో వైసీపీని కూకటివేళ్లతో పెకిలించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఐదు మండలాల్లో టీడీపీ విజయం కోసం కార్యకర్తలు పాటుపడుతున్నారన్నారు. ఎక్కడా విభేదాలకు తావు లేకుండా చేశామన్నారు. బీజేపీ, టీడీపీ, జనసేన పార్టీలకు చెందిన నాయకులు ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకున్నారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని కంకణం కట్టుకున్నామన్నారు. ఉద్యోగులు, ప్రజలు, కార్మికులు, రైతులు, బలహీన, బడుగు, పేద వర్గాలు, మైనార్టీలు, దళితులు తదితరులు కూటమి కే మద్దతు పలుకుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హస్తి చంద్రరాజు, గ్రంధే బాలసుబ్రహ్మణ్యం, బీసీ నాయకులు సుబ్రహ్మణ్యం, గిద్దలూరు భాను, క్షత్రియ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వెంగమరాజుపోడులో ముక్కా సాయివికాస్‌రెడ్డి ప్రచారం

కూటమి విజయమే లక్ష్యం



సింగనమల లో ప్రచారం చేస్తున్న రూపానందరెడ్డి

పెనగలూరు, మే 5: కూటమి విజయమే లక్ష్యంగా పని చేస్తామని టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్ తెలిపారు. ఆదివారం రైల్వేకోడూరు నియోజకవర్గంలోని సింగనమల, కొత్తసింగనమల, ఇండ్లూరు అరుంధతివాడ, పెనగలూరు దళితవాడ, నాగాయపేట, జాడావారిపల్లెల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీకి కాలం చెల్లిపోయిందన్నారు. ప్రజలు కూటమి వైపు ఉన్నారన్నారు. జూన్ 4న సాయంత్రం కల్లా పెట్టేబేడా సర్దుకునిపోవాలన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతాయన్నారు. టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి పలు గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేశారు. పెనగలూరులో కూటమి పాగా వేస్తుందన్నారు. జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ ముమ్మరంగా ప్రచారం చేశారు. తనకు ఒక్క చాన్సు ఇస్తే రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలకు ప్రజలు పూల వర్షం కురిపించారు. అనంతరం సింగమన సర్పంచ్ ఎర్రి శివయ్య కూటమి కండువా వేసుకున్నారు. ఆయన తో పాటు వైసీపీ వార్డు సభ్యుడు టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి సమక్షంలో పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, సింగనమల మాజీ సర్పంచులు నీరుగట్టు యానాదయ్య, గుండ్లూరు సుబ్బరాయుడు, యువ నాయకులు గుండ్లూరు మహేంద్ర, జీ. శివకుమార్, క్లస్టర్ ఇన్‌చార్జ్ నాగేశ్వర్‌నాయుడు, మాజీ ఇన్‌చార్జ్ పి. రవికుమార్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొత్త బాలకృష్ణ, పార్లమెంట్ క్లస్టర్ అధ్యక్షుడు ఎన్. రాంప్రసాద్ నాయుడు, జిల్లా కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, మండల మాజీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, జయ రామయ్య నాయుడు, బాబునాయుడు, తిరణంపల్లె వెంకటేశ్వర్లు, చంద్రయాదవ్, భాస్కర్‌నాయుడు, సుబ్బరాయుడు, కానాల శంకరయ్య, కే. సుధాకర్, తోట సుబ్బరాయుడు, పి. సుబ్రహ్మణ్యం, ధనుంజేయనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముక్కా శిరీష ఆధ్వర్యంలో ప్రచారం

పుల్లంపేట, మే 5 : మండల పరిధిలోని పుత్తనవారిపల్లె, కోనయ్యగారిపల్లె, సీతారాంపేట, అగ్రహారం గ్రామాలలో గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్‌ను గెలిపించాలని ముక్కా శిరీష ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆయా గ్రామాల ప్రజలు పూలతో స్వాగతం పలికారు. చేనేత సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని టీడీపీ నాయకులు హామీలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్ర నాయుడు, బీజేపీ మండల ఇన్‌చార్జి గండికోట రామకృష్ణయ్య, అజయ్‌బాబు, చుండు ఈశ్వర్‌నాయుడు, ఉపాధ్యక్షుడు కాపెర్ల ంద్రశస్త్రఖర్ నాయుడు, ఎన్ఆర్ఐ పిడికిటి శ్రీనివాస చౌదరి, నరేష్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



ఓబులవారిపల్లెలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ముక్కా వరలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు



కేసీఅగ్రహారంలో స్థానికులను టీడీపీ లోకి ఆహ్వానిస్తున్న ముక్కా రిషికారెడ్డి



చిట్వేలి లో ప్రచారం చేస్తున్న టీడీపీ యువత, నాయకులు, కార్యకర్తలు

బ్యాలెట్ బాక్సుల తరలింపుపై వివాదం

- అధికారులతో టీడీపీ నేతల వాగ్వాదం
- నిబంధనల మేరకే వ్యవహరిస్తున్నాం : ఆర్వో





రాజంపేటలో ఒకే చోటకి చేర్చిన బ్యాలెట్ బాక్సులు, ఆర్వోతో వాగ్వాదం చేస్తున్న టీడీపీ నాయకులు మహేష్‌నాయుడు తదితరులు, వారిస్తున్న సీఐ

రాజంపేట టౌన్, మే 5 : రాజంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆదివారం జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. తొమ్మిది గదుల్లో పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేయగా, తొలిరోజు 1547 ఓటు పోల్ కావాల్సి ఉండగా 1386 మంది ఓట్లు వేశారు. 89.59 శాతం ఓటింగ్ నమోదైంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ పోలింగ్ జరిగింది. పోలింగ్ అనంతరం తొమ్మిది రూముల్లోని బ్యాలెట్ బాక్సులను అక్కడికక్కడే సీజ్ చేశారు. ఆ సమయంలో ఇరు పార్టీల పోలింగ్ ఏజెంట్లు ఉన్నారు. సీజ్ చేసిన బాక్సులను ఒక గదిలోకి తెచ్చి సీజ్ చేసిన బాక్సుల్లో ఉన్న పోస్టల్ బ్యాలెట్లను.. తక్కువ బాక్సుల్లో సర్దడానికి అధికారులు నిర్ణయించారు.. ఈ విషయం ఒక్కసారిగా భగ్గుమంది. ఏజెంటు లేని సమయంలో సీజ్ చేసిన బాక్సులను ఎలా తెరుస్తారని తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మహేష్‌నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు హరిప్రసాద్, వెంకటేశ్వర్లనాయుడు, గంప శివ, మండల అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు అభ్యంతరం వ్యక్తం చేశారు. సీజ్ చేసిన బాక్సులను ఏజెంటు లేని ఎలా తెరుస్తారని ఆర్వోను ప్రశ్నించారు. దీంతో టీడీపీ నాయకులకు, ఆర్వోకు మధ్య వాగ్వాదం జరిగింది. పట్టణ సీఐ మద్దయ్య ఆచారి అక్కడికి చేరుకొని తెలుగుదేశం నేతలకు సర్దిచెప్పారు.

ఈ విషయమై ఆర్వో మోహన్‌రావు విలేకర్ల తో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశం మేరకే చర్యలు తీసుకుంటామని, కొందరుఆకతాయిలు కావాలని సోషియల్ మీడియాలో పోస్టులు చేయడం వల్ల ఈ వివాదం చెలరేగిందన్నారు. తొమ్మిది గదుల్లోని తొమ్మిది బాక్సుల్లో కేవలం 1350 ఓట్లను ఉంచడం ఇబ్బంది కావడంతో, ఆ బాక్సులన్నీ ఒక చోట చేర్చి, వాటిని కొన్ని బాక్సుల్లోనే సర్ది సీజ్ చేసి ట్రెజరీ ఆఫీసులో భద్రపరుస్తామన్నారు. అధికారుల ముందు ఎన్నికల నిబంధనలకు లోబడి చర్యలు తీసుకున్నామన్నారు. వివాదాస్పదమైన అంశాలను సోషియల్ మీడియాలో పెట్టి ఇబ్బందులపాలు చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

20 మందికి కంటి ఆపరేషన్లు

రాయచోటిటౌన్, మే 5: మండల పరిధిలోని చెన్నముక్కపల్లె లయన్స్ కంటి ఆసుపత్రిలో ఆదివారం 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 20 మందిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. గతంలో ఆపరేషన్ చేయించుకున్న 35 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా అద్దాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటి ఆసుపత్రి చైర్మన్ వైవీఆర్ స్వరూపగుప్త, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లయన్ చెన్నూరు అన్వర్‌బాషా, లయన్ శివరామిరెడ్డి, కంటి వైద్యులు సురేశ్‌బాబు, భార్గవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మూలి రాజగోపాల్‌రెడ్డి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటి ఆపరేషన్లకు ఎంపిక చేస్తున్న వైద్యులు

గంగమ్మకు ఘనంగా పూజలు

లక్కిరెడ్డిపల్లె, మేః: అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ తల్లికి ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. చైత్రమాసంలో వచ్చే ఆదివారంలో అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి బోనాలు సమర్పించారు. ఎండాకాలంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

లక్కిరెడ్డిపల్లె, మేః: మండల తహసీల్దార్ కార్యాలయం సమీపంలో నివాసముంటున్న ఇందాద్ (20)అనే యువకుడు ఆదివారం సాయంత్రం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతిచెందాడు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

అబద్ధాల జగన్ ఇక ఇంటికే..

- టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, మే 5: అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డిని ప్రభుత్వ ఉద్యోగులు నేడు బ్యాలెట్ ద్వారా ఇంటికి పంపిస్తున్నారని రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆది వారం మండలంలోని రాజుపల్లి, గొల్లపల్లెల్లో ఆయన ఇం టింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మా ట్లాడుతూ అధికారం కోసం ఆడిన అబద్ధాలే ఆయనను ఇం టికి పంపిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో అరాచ కాలు, అన్యా యాలు, అక్రమాలు, దోపిడీలు, భూకబ్జాలు, దౌర్జన్యాలతో పేదల కడుపు కొట్టిన ఘనత జగన్‌మోహన్ రెడ్డిదేనన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో కచ్చితంగా తెలుగు దేశం పార్టీ 160 స్థానాలు సాధించి చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రి అవుతాడని మళ్లీ ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణాంధ్ర పరి పాలన వస్తుందన్నారు. రాయచోటి నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారు. ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. శ్రీకాంత్‌రెడ్డి కూడా ఇంటికి వెళ్లే పరిస్థితి ఆసన్నమైం దన్నారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన 20 కుటుంబా టీడీపీలో చేరాయి. .ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు కాంట్రాక్టరు వెంకట్రామరాజు, ఆంజనేయులు, చెల్లు వంశీయులు, రామచంద్ర, శ్రీనివాసులు, ప్రభావతమ్మ, కొండూరు శ్రీనివాసులు, శ్రీధర్‌బాబు, వెంకట్రమణ, సరోజ, బీజేపీ, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నమండెం: అరాచక వైసీపీ ప్రభుత్వాన్ని త రిమికొట్టి అభివృద్ధికి ఓటేయాలని రాయచోటి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి కుటుంబ సభ్యులు హరితరెడ్డి, సౌమ్యరెడ్డిలు పిలుపునిచ్చారు. వండాడి గ్రామ పంచాయతీలోని పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. పొరపాటున మళ్లీ వైసీపీకి ఓటు వేస్తే, ఈ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలతో మన తాతలు సంపాదించిన భూములు సైతం మన ముఖ్యమంత్రి లాక్కుంటాడని వివరించారు.

రామాపురం: గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. రమేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని ఆయన ఇంట్లో పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ప్రచారం, పోలింగ్ మేనేజ్‌మెంట్ అంశాలపై చర్చించారు.

సంబేపల్లె: మార్చి 13న జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి రాయచోటి నియోజకవర్గ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని గెలిపించాలని శివారెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఆదివారం నాగిరెడ్డి గదరిపల్లె, పోతువాండ్లపల్లె, బండకాడపల్లి, హరిజనవాడ తదితర గ్రామాల్లో మాజీ మండలాధ్యక్షులు ఇంద్రావతమ్మ, కోడలు ప్రమాణ, కుమారుడు గోపీనాథ్‌రెడ్డి, మనుమడు యశ్వంత్‌తో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు ఓట్లు వేసి కూటమి అభ్యర్థులను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్బరాజుయాదవ్, భాస్కర్‌రెడ్డి, అమర్‌నాధరెడ్డి, మాసవల్లి తదితరులు పాల్గొన్నారు.



లక్కిరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న టీడీపీ అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి

సైకిలెక్కిన మాజీ సర్పంచ్..

గాలివీడు: గాలివీడు మండల మైనార్టీ నాయకుడు, నూలివీడు మాజీ సర్పంచ్ షేక్. ఫరీద్‌బాషా ఆదివారం మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమక్షంలో టీడీపీలోకి చేరారు. ఈయన తెలుగుదేశం పార్టీలోకి రావడంతో మైనార్టీల్లో ఆ పార్టీకి బలం చేకూర్చినట్లైంది. ఈ సందర్భంగా షరీద్‌బాషా మాట్లాడుతూ రాంప్రసాద్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తానన్నారు.

రామాపురం: మండలంలోని కల్పనాయునిచెరువు పంచాయతీ గాండ్లగుండ్లపల్లె హరిజనవాడకు చెందిన పూసపాటి రామసుబ్బమ్మ, నాగేశ్వరరావు, వెంకటస్వామి, సురేంద్ర, రాజు, సుబ్బరావు, వెంకటేశ్, సుబ్బయ్య, పూజయ్య, వెంకట్రమణ, రవీంద్ర, రామాంజితోపాటు 50 కుటుంబాలు ఆదివారం వైసీపీని వీడి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి సమక్షంలో టీడీపీలో చేరాయి. టీడీపీ విజయానికి కృషి చేస్తామని వారు తెలిపారు.



టీడీపీలో చేరిన వారితో మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



టీడీపీలోకి చేరిన మాజీ సర్పంచ్ షరీద్‌బాషా



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



మండిపల్లి కుటుంబ సభ్యులకు ఘనస్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న శివారెడ్డి కుటుంబ సభ్యులు

డీఎస్పీపై ఎన్నికల సంఘం వేటు

- *తక్షణమే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఆదేశాలు*
- *నిందితులను కాపాడబోయి.. తానే బలై పోయాడు*



రాయచోటి, మే 5 (ఆంధ్రజ్యోతి): రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషాపై ఎన్నికల సంఘం వేటు వేసింది. తక్షణమే ఆ బాధ్యతల నుంచి తప్పుకుని హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేయమని ఆదివారం ఆదేశాలు జారీచేసింది. అధికారపార్టీకి చెందిన నిందితులను కాపాడబోయి.. ఎన్నికల సంఘం దెబ్బకు తానే బలైపోయాడు. పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారిన ఈ బదిలీ పూర్వాపరాలు గమనిస్తే.. ఇటీవల పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం విఠల గ్రామం వద్ద టీడీపీ ప్రచార రథాన్ని ఇద్దరు వ్యక్తులు వచ్చి పెట్రోలు పోసి కాల్చారు. ఈ సంఘటనలో డ్రైవర్ బాబాచారి స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటనపై పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లా కిశోర్‌కుమార్‌రెడ్డి భార్య తనూజారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళన చేశారు. త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామనే హామీతో టీడీపీ నాయకులు ఆందోళన విరమించారు. అయతే సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా.. నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకి సీఐ గుర్తించినా.. నిందితుల అరెస్టు చూపలేదు. దీని వెనుక వైసీపీ నాయకుల ఒత్తిడి ఉండడంతో సీఐని డీఎస్పీ మందలించినట్లు సమాచారం. ఇదే డీఎస్పీ పీలేరు మండలంలో టీసీపై పార్టీకి చెందిన ప్రచార రథాలను వైసీపీ నాయకులు దహనం చేసిన కేసులో వెంటనే స్పందించి ఏడుగురు వైసీపీ నాయకులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. అయితే వాల్మీకిపురం దగ్గర జరిగిన కేసులో నిందితులను అరెస్టు చేయలేదు. డీఎస్పీ తాత్సారం చేస్తున్నాడని టీడీపీ నాయకులు అనుమానించారు. దీనిపై రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో.. విచారించిన రాష్ట్ర ఎన్నికల సంఘం రాయచోటి డీఎస్పీపై బదిలీ వేటు వేసినట్లు తెలిసింది. అధికారపార్టీ కోసం మరో అధికారి బలయ్యాడని పలువురు పేర్కొంటున్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కలకడ, మే 5:మనస్థాపంతో ఉరేసుకున్న మహిళ(48) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హెచ్‌సీ రమేష్‌బాబు తెలిపారు. ఆయన వివరాల మేరకు మండలంలోని కదిరాయచెరువు పంచాయతీ బొంతలవారిపల్లెకు చెందిన మల్లికార్జున భార్య ఆదెమ్మ గత నెల 29న కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించారు. బాధితురాలు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందిందన్నారు. మృతురాలి కుమారుడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

పాత్రికేయుడిపై పోలీసుల దాడి

కురబలకోట, మే 5: విధులు నిర్వహిస్తున్న పాత్రికేయుడి పై పోలీసుల దాడి చేసిన సంఘటన ఆదివారం మండ లంలో జరిగింది. ఆదివారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి మండలంలోని అంగళ్ళులో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం కవరేజ్ చేయడానికి వెళ్ళిన పాత్రికేయుడు నాగరాజపై హరిబాబు అనే పోలీసు దాడి చేయడంతో పాటుగా దురుసుగా ప్రవర్తించాడు. అంతే కాకుండా అతని వద్దనున్న సెల్ ఫోన్ లాక్కొని నేలపై కొట్టి ధ్వంసం చేశాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని పలువురు విలేకరులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

'జగన్ మళ్లీ గెలిస్తే రాష్ట్రం అధోగతే..'

బి.కొత్తకోట, మే5: రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బి.కొత్తకోట పట్టణంలోని బెంగళూరు రోడ్డునుంచి జ్యోతిచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో జగన్ 8లక్షల కోట్లు అప్పు చేశా రన్నారు. ప్రత్యేకంగా తంబళ్లపల్లె, పుంగనూరు లలో చూస్తే తాలిబన్ల పాలన కంటే ఘోరంగా రౌడీ రాజ్యం నడుస్తోంద న్నారు. తంబళ్లపల్లె అభ్యర్థి ఎంయన్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లెలో అరాచకపాలన అంతం కోసం వైసీపీ ని తరిమి కొట్టాలని కోరారు.

చంద్రబాబును కలిసిన వేమన సతీష్



చంద్రబాబుతో సతీష్ వేమన, జయచంద్రారెడ్డి

(రాయచోటి-ఆంధ్రజ్యోతి): ప్రజాగళం కార్యక్రమంలో భాగంగా.. ఆదివారం అంగళ్లుకు వచ్చిన టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్ కలిశారు. తంబళ్ళపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డితో కలిసి ఆయన చంద్రబాబును కలిశారు.

సుగవాసికి జైకొట్టిన క్షత్రియ సామాజికవర్గం

- మూకుమ్మడిగా ప్రచారం
- సుగవాసికి బ్రహ్మరథం

రాజంపేట, మే 5: టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఆదివారం అన్నీ మంచి శకునాలే ఎదురయ్యాయి. నియోజకవర్గంలో బలమైన క్షత్రియ సామాజిక వర్గ నేతలందరూ పంతం వీడి మద్దతు పలికారు. రాజంపేట పార్లమెంటు టీడీపీ జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, నియోజకవర్గ టీడీపీ నాయకులు సోమలరాజు చంద్రశేఖర్‌రాజు, జిల్లా టీడీపీ మహిళ అధ్యక్షురాలు అనసూయమ్మ, జనసేన పార్టీ పార్లమెంటు నాయకులు శ్రీనివాసరాజు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, మండల మాజీ అధ్యక్షుడు రామరాజు కుమారుడు కొండూరు శరత్‌కుమార్‌రాజు, రాజంపేట పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి, రాజంపేట నాయకులు అద్దేపల్లి ప్రతాప్‌రాజు, జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షుడు, క్షత్రియ సంఘం నేత కరుణాకర్‌రాజు ఐక్యతారాగాన్ని ఆలపించారు. క్షత్రియ గ్రామాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. సుమారు 15 వేల ఓట్లను శాసించే ఈ నేతలు ఒక్కటి కావడం, వారంతా సుగవాసి బాలసుబ్రమణ్యంకు మద్దతు పలకడంతో తెలుగుదేశం పార్టీకి కొండంత బలాన్నిచ్చింది. నియోజకవర్గంలో గెలుపోటములను శాసించే క్షత్రియ సామాజిక ప్రధాన నాయకులందరూ ప్రచారానికి శ్రీకారం చుట్టడంతో వైసీపీకి తీవ్ర షాక్ తగిలింది. కారంపల్లె పంచాయతీ పరిధిలోని ములక్కాయపల్లె, ఎర్రబల్లి, తాళ్లపాక, హస్తవరం, చెర్లోపల్లె తదితర గ్రామాల్లో సుగవాసి బాలసుబ్రమణ్యం వెంట నడుస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ రాజంపేటను జిల్లా కాకుండా చేసి అన్నమయ్య ప్రాజెక్టును తెంచి, మెడికల్ కళాశాల రాకుండా చేసి అన్ని రకాలుగా తీవ్ర అన్యాయం చేసిన వైసీపీ నేతలకు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను గెలిపించుకోవడానికి తాము ప్రచారం తీవ్రతరం చేసినట్లు తెలిపారు. క్షత్రియ సంఘ నాయకులు ములక్కాయలపల్లెకు చెందిన రమణరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమణరాజు ఆధ్వర్యంలో బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాల నడుమ గజమాలను వేసి స్వాగతించారు. కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకులు పోలి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

అలక మానిన మేడా..

ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి చిన్నాన్న కుమారుడు మేడా విజయశేఖర్‌రెడ్డి ఎట్టకేలకు అలకపాన్పు నుంచి దిగి ఆదివారం ప్రచారం ప్రారంభించారు. టికెట్టు రాకపోవడంతో ఈ మధ్య ఆయన స్తబ్దుగా ఉన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో పాటు జిల్లా నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డితో చర్చించి, సముచితస్థానం కల్పిస్తామని తెలపడంతో ఆయన టీడీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. దీంతో ఆదివారం నందలూరులో ఆర్టీసీ రీజియన్ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడుతో కలిసి నందలూరులో ప్రచారం నిర్వహించారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను, ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని తీరుతామని ప్రతినబూనారు.


బాలసుబ్రమణ్యంకు మద్దతుగా ఐక్యతారాగాన్ని ఆలపిస్తున్న క్షత్రియ సంఘ నేతలు, ఫొటోలో జగన్‌మోహన్‌రాజు, సోమలరాజు చంద్రశేఖర్‌రాజు, శివరామరాజు, శరత్‌కుమార్‌రాజు, ప్రతాప్‌రాజు, కరుణాకర్‌రాజు

జోరుగా ప్రచారం

రాజంపేట పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రాంతాల్లో జనసేన, బీజేపీ, టీడీపీ తరపున ఆయా ప్రాంతాల నేతలు ఆదివారం పెద్దఎత్తున ప్రచారం నిర్వహించారు. రాజంపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేష్‌నాయుడు, జిల్లా కార్యదర్శి కృష్ణ, జనసేన పార్టీ పార్లమెంటు నాయకులు శ్రీనివాసరాజు, కరుణాకర్ రాజు, ఛాయాదేవి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్, టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, పట్టణ అధ్యక్షుడు డీఆర్‌ఎల్ మణి, మండల అధ్యక్షుడు గన్నె సుబ్బనరసయ్యానాయుడు, నేత మిరియాల జ్యోతి, తాళ్లపాక నాయకులు జవ్వాజి అదృష్టదీపుడు, మాజీ సర్పంచ్ ఉద్ధండం బ్రహ్మయ్య, మైనారిటీ నాయకులు ఎత్తున ప్రచారం నిర్వహించారు.

ఒంటిమిట్ట: అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతలను ఆదుకుంటానని టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం అన్నారు. ఆదివారం మండలంలోని కొత్త మాధవరంలో స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేనేత సామాజిక వర్గం వారు ఎప్పుడూ టీడీపీకి అండగా ఉంటారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతలను అన్ని విధాలా ఆదుకుంటామన్నారు. ప్రచారంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. మధ్యాహ్నం మండల టీడీపీ ఇన్‌చార్జి సుగవాసి శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్థానిక టీడీపీ నేతలు ఇంటింటి ప్రచారం చేశారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు, ఎన్‌డీఏ ఉమ్మడి అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో సుగవాసి శ్రీనివాసులు, వెంకటయ్య, నామాల వెంకటసుబ్బయ్య, ప్రసాద్, సాదు శ్రీనివాసులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సుండుపల్లి: రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలసుబ్రమణ్యం, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను అఖండ మెజారిటీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్‌బాబు తెలిపారు. ఆదివారం సుండుపల్లి మండలంలోని పొలిమేరపల్లి గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ధర్మానికి అధర్మానికి మధ్య 2024 సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్నాయని ప్రజలను వివరించారు. ధర్మం వైపు కూటమి అభ్యర్థులు, అధర్మం వైపు వైసీపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. భూదందాలు అక్రమ కేసులు అరాచకాలు వైసీపీ పాలనలో చూశామని అభివృద్ధి సంక్షేమాన్ని తెలుగుదేశం పాలనలో చూడబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డప్ప, టీడీపీ నాయకులు రెడ్డి శేఖర్‌రాజు, శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖర్‌రాజు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రాజు, బీజేపీ నాయకులు వెంకటరామరాజు, మహేశ్వర్‌రాజు, జనసేన మండల మహిళా నాయకురాలు రెడ్డి రాణితో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సిద్దవటం: చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటే ఎన్‌డీఏ కూటమితోనే సాధ్యమవుతుందని రాజంపేట కూటమి టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, తిరుపతి నియోజకవర్గ జనసేన పార్టీ పరిశీలకుడు అతికారి కృష్ణ అన్నారు. మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీలోని పార్వతీపురం, రామకృష్ణాపురం, వెంకటేశ్వరపురం, మాధవరం, ఎస్.కె.ఆర్ నగర్ గ్రామాలలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని ప్రచారం చేశారు. ముందుగా రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం గ్రామంలో వెలసిన భద్రావతి, భావనారాయణ స్వామి, శీతల గంగమ్మ అమ్మవారికి పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. టీడీపీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడుకు వెంకటసుబ్బయ్య వాణిజ్య రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి గంజి సుబ్బరాయుడు, జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య, పార్లమెంటు వాణిజ్య విభాగ అధికార ప్రతినిధి చలపాటి చంద్ర, రాజంపేట పార్లమెంటు టీసీ సెల్ అధికార ప్రతినిధి జింకా శివ, మాజీ ఉప మండల అధ్యక్షుడు మాసా బాలకృష్ణ, ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ మెంబర్ మల్లు వెంకటసుబ్బారెడ్డి, తెలుగు యువత మాజీ ఉపాధ్యక్షుడు కుప్పాల వెంకటసుబ్బయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సత్యానారాయణ రెడ్డి, అసెంబ్లీ అధికార ప్రతినిధి రామ్మోహన్ నాయుడు, మాజీ సర్పంచ్ రాజశేఖర్ యాదవ్, యువ నాయకులు రాజానాయుడు, తదితరులు పాల్గొన్నారు.

బీసీ నాయకుడికి అభినందన

మండలం ఉప్పరపల్లెకు చెందిన బీసీ సెల్ నాయకుడు శివప్రసాద్ టీడీపీ యాప్‌ను ఉపయోగించి తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం చేపడుతున్న మంచి పనులను వైసీపీ ప్రభుత్వం చేసిన అన్యాయాలను జనాలలోకి తీసుకెళుతున్నారు. దీంతో ఆయన సేవలను గుర్తించిన తెలుగుదేశం పార్టీ మంగళగిరి నుంచి సైకిల్ సింబల్‌ను ఆయనకు పంపించింది. ఈ సైకిల్ సింబల్స్‌ను రాజంపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆయనకు అందజేసి అభినందించారు.

నందలూరు: నారా చంద్రబాబు నాయుడును సీఎంగా చూడటమే తమ ధ్యేయమని ఆర్టీసీ రీజియన్ మాజీ చైర్మన్ ఎద్దల సుబ్బరాయుడు అన్నారు. మండలంలోని నందలూరు గ్రామ పంచాయతీలో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థులు బీజేపీ బలపరిచిన రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి కమలం గుర్తుకు తెలుగుదేశం పార్టీ బలపరిచిన రాజంపేట అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తూ ఇంటింటా ఆదివారం ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సుగవాసి సుధాకర్, మేడా విజయ శేఖర్‌రెడ్డి, యల్లటూరు శివరామరాజు, సమ్మెట శివప్రసాద్, ఎద్దల విజయసాగర్, సుగవాసి కళ్యాణ్, పాలగిరి మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనరసయ్య, జంగంశెట్టి సుబ్రమణ్యం, గంటా గోపి, ఉప్పుశెట్టి సుధీర్, మోడపోతుల రాము, మస్తానయ్య, వేణు, గంగాధర్, ప్రవీణ్, యానాది, శివ, ఆకుల చలపతి, సుబ్బరామయ్య, రమేష్, శ్రీనివాసులు, వెంకటయ్య, పెంచలయ్య, యూసుఫ్, మహబూబ్ బాష, శివయ్య, సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లె: రాజంపేట అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బాలసుబ్రమణ్యం, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్‌బాబు కోరారు. ఆదివారం మండలంలోని పొలిమేరపల్లె గ్రామ పంచాయతీలో ఆయన ఇంటింటి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, టీడీపీ నాయకులు రెడ్డిశేఖర్‌రాజు, శ్రీనివాసులరెడ్డి, చంద్రశేఖర్‌రాజు, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌రాజు, బీజేపీ నాయకులు వెంకట్రామరాజు, మహేశ్వర్‌రాజు, జనసేన మండల మహిళా నాయకురాలు రెడ్డిరాణితో పాటు పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

టీడీపీకి జంగం సంఘం మద్దతు

తెలుగుదేశం గెలుపే లక్ష్యం అని జంగం సంఘం జిల్లా అధ్యక్షుడు అందెల వెంకట్రమణ తెలిపారు. ఆదివారం మండలంలోని చిన్నగొల్లపల్లి గ్రామం పాత జంగంపల్లెలో జరిగిన ఒక కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, సుగవాసి ప్రసాద్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనను జంగం సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి శివకుమార్‌నాయుడు, ప్రధాన కార్యదర్శి ప్రసాద్‌బాబు, బీసీ నాయకులు సురేశ్, సుండుపల్లె గ్రామ అధ్యక్షుడు సుబ్బరాం, శివబాలయ్యతో పాటు పెద్ద సంఖ్యలో జంగం సంఘం నాయకులు హాజరయ్యారు.


సుగవాసి బాలసుబ్రమణ్యంతో పాటు ప్రచారం నిర్వహిస్తున్న క్షత్రియ సంఘ నాయకులు


బాలసుబ్రమణ్యంకు బ్రహ్మరథం పట్టిన తాళ్లపాక గ్రామస్తులు


మన్నూరులో పెద్దఎత్తున ప్రచారానికి శ్రీకారం చుట్టిన టీడీపీ నాయకులు


నందలూరులో ఎద్దల సుబ్బరాయుడుతో కలిసి ప్రచారానికి శ్రీకారం చుట్టిన మేడా విజయశేఖర్‌రెడ్డి


ఊటుకూరు గ్రామంలో ముమ్మర ప్రచారం చేస్తున్న జనసేన, టీడీపీ నాయకులు


సుగవాసికి పూలమాలలతో స్వాగతం పలికిన టీడీపీ నేతలు


టీడీపీకి ఓటువేయాలని అభ్యర్థిస్తున్న బాలసుబ్రమణ్యం


సైకిల్స్ సింబల్స్‌ను శివప్రసాద్‌కు అందజేస్తున్న బాలసుబ్రమణ్యం


పొలిమేరపల్లె గ్రామ పంచాయతీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్‌బాబు

నేడు పోలింగ్ అధికారులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

- జిల్లా ఎన్నికల అధికారి

కడప(కలెక్టరేట్) మే 5: సోమవారం 6న కూడా ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ అధికారులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓటు నమోదు చేసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయరామరాజు ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ఈ నెల 5న పోస్టల్ బ్యాలెట్ అనివార్య కారణాల వల్ల నమోదు చేసుకోలేకపోయిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లు 6న కూడా తమకు కేటాయించిన నియోజకవర్గ ఫెసిలిటేషన్ పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటలలోగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుత్తు షాక్‌తో రైతు మృతి


విద్యుత్తు షాక్‌తో మృతి చెందిన రామిరెడ్డి

ఖాజీపేట, మే 5: మండల పరిధిలోని సిద్ధాంతిపురం గ్రామానికి చెందిన కందుల రామిరెడ్డి (52) అనే రైతు విద్యుత్తు షాక్‌తో మృతిచెందాడు. వివరాల్లోకి వెళ్లితే... సిద్ధాపురం గ్రామానికి చెందిన రామిరెడ్డి తన పంట పొలంలో మోటారు వేసేందుకు వెళ్లి విద్యుత్తు షాక్‌కు గురయ్యాడు. పొలం దగ్గరకు వెళ్లి ఎంతసేపటికి రాకపోవడంతో ఫోన్ చేయగా ఎత్తకపోగా అనుమానం వచ్చి పొలం దగ్గరకు వెళ్లితే విద్యుత్తు షాక్‌కు గురై కిందపడి ఉండటాన్ని గమనించిన బంధువులు హుటాహుటిన ఆస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో ఆ మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ జరగాలంటే చంద్రబాబు గెలవాలి

- ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ

రాయచోటిటౌన్, మే 5: సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చినప్పటికీ అది ఏపీలో అమలు జరగాలంటే రాబోయే ఎన్నికల్లో జగన్ పార్టీని ఓడించి చంద్రబాబును సీఎం చేయాల్సిందేనని, ఆ దిశగా మాదిగలు టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు శ్రమించాలని ఎంఆర్ పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని పీసీఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాలులో ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు బండకింద మనోహర్ మాదిగ అధ్యక్షతన రాయచోటి నియోజకవర్గ మాదిగల ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోడీ, రాష్ట్రంలో చంద్రబాబులతోనే ఎస్సీ వర్గీకరణ, మాదిగల అభివృద్ధి సాధ్యమన్నారు. 30 ఏళ్ల మాదిగల ఆవేదనను ప్రత్యక్షంగా, విశ్వరూప మహాసభకు చూడడమే కాకుండా వంద రోజుల్లో వర్గీకరణకు పరిష్కారం చూపుతారన్నారు. అదే విధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగలకు అండగా నిలబడి వర్గీకరణ చేసి మరోసారి వర్గీకరణకు మాదిగల రాజకీయ ఆర్థిక అభివృద్ధికి చంద్రబాబు ముందుకు రావడంతోనే కూటమి పార్టీలకు మద్దతుగా నిలుస్తున్నామన్నారు. మాదిగల బంగారు భవిష్యత్తు కోసం జగన్ పార్టీ ఎన్ని ప్రలోభాలు పెట్టినా లెక్కచేయకుండా రాబోయే ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. అనంతరం టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశమే గర్వించదగ్గ ఉద్యమనేత మంద కృష్ణ మాదిగ అని, తన గెలుపు కోసం రాయచోటికి వచ్చి మాదిగలంతా తనకు అండగా నిలబడేలా ప్రచారం చేయడం మరిచిపోలేని సంఘటన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జాతీయ నాయకులు నరేంద్రబాబుమాదిగ, సీనియర్ నాయకులు శివయ్య, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర, రాష్ట్ర నాయకులు చిన్నా, మురళీ, ఎంఎస్‌పీ రాష్ట్ర నాయకులు రాధాకృష్ణ, జిల్లా నాయకులు చెంగయ్య, మందా శివయ్య, నియోజకవర్గ నాయకులు మహదేవ, సీవీ రమణ, ఆనంద్, ఆంజినేయులు, మారుతీప్రసాద్‌లతో పాటు నియోజకవర్గ పరిధిలోని మాదిగలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.


మందకృష్ణమాదిగను, రాంప్రసాద్‌రెడ్డిలను గజమాలతో సత్కరిస్తున్న మాదిగలు

వంద మోకాలిమార్పిడి శస్త్ర చికిత్సలు విజయవంతం

కడప(సెవెన్‌రోడ్స్), మే 5: రాయలసీమలో మొట్టమొదటిసారిగా విద్యాసాగర్ హాస్పిటల్, కడపలో రోబెటిక్ టెక్నాలజీని ఉపయోగించి 100 మోకాలి కీళ్లమార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించినట్లు డాక్టర్ విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2009లో కడపలో సాంప్రదాయ పద్ధతిలో (కన్వెన్షనల్) మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలు ప్రారంభించి మెరుగైన ఫలితాల కోసం 2019లో కంప్యూటర్ నావిగేషన్ టెక్నాలజీని పరిచయం చేశామన్నారు. అత్యాధునిక ప్రపంచ స్థాయి రోబెటిక్ టెక్నాలజీని 2024లో రాయలసీమలో మొట్టమొదటసారిగా కడప నగరానికి తీసుకువచ్చినట్లు వివరించారు. రోబోటిక్ టెక్నాలజీ ద్వారా ప్రతి పేషంటుకు పర్సనలైజ్డ్ ప్లానింగ్ ద్వారా మోకాలి 3డి ఇమేజెస్ సహాయంతో సర్ఫేస్ మ్యాపింగ్ ద్వారా సబ్ మిల్లీమీటరు స్థాయిలో 100 శాతం ఖచ్చితత్వంతో మోకాలి పరికరాన్ని అమర్చుతున్నట్లు తెలిపారు. తద్వారా పేషంటు తక్కువ కాలంలోనే రికవరీ, మోకాలు పరికరాలు ఎక్కువ కాలం మన్నిక, సాధారణ మోకీలు అనే భావన, తక్కువ బ్లడ్ టిష్యూలాస్ వంటి అనేక ప్రయోజనాలు ఉంటాయన్నారు. గత కొన్నేళ్లుగా 6 వేలకు పైగా మోకీలు శస్త్రచికిత్సలు చేసిన అనుభవంతో పాటు అత్యాధునిక ప్రపంచస్థాయి రోబోటిక్ టెక్నాలజీ వినియోగంతో మరింత సత్ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలక్ష్మి, హాస్పిటల్ సిబ్బంది, నగరానికి చెందిన ప్రముఖ డాక్టర్లు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్, రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ, ఇంటాక్ ప్రతినిధులు విద్యాసాగర్ హాస్పిటల్ వారు చేసిన విశేష కృషిని అభినందిస్తూ డాక్టర్ విద్యాసాగర్, హాస్పిటల్ సిబ్బందిని సత్కరించారు.



కేక్‌కట్ చేస్తున్న డాక్టర్ విద్యాసాగర్, సిబ్బంది

మార్పు కోరుకుంటోంది

● మూడో పర్యాయం ఓటమి ముప్పు తప్పదా..? ● టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుపై ధీమా
● హ్యాట్రిక్ కొట్టేందుకు వైసీపీ అభ్యర్థి రఘురాముడి ఎత్తులు ● సూపర్‌సిక్స్ పథకాలతో టీడీపీ వైపు జనం మొగ్గు

మైదుకూరు, మే 5: రాయలసీమ కూడలి మైదుకూరు నియోజకవర్గం ఈ ఎన్నికల్లో మార్పుకోరుకుంటోంది. 1967 నుంచి ఇప్పటి వరకు జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎవరైనా రెండు సార్లు గెలిస్తే మూడో సారి ఓడి పోవడం ఆనవాయితీగా వస్తోంది. ఇదే క్రమంలో మైదుకూరులో టీడీపీ గెలిచే ఛాన్స్ ఉంటుందని విశ్లేషకుల అభిప్రాయం. 1955 నుంచి జరిగిన అసెంబ్లీ ఎన్నికలు మొదలు ఒకేసామాజికవర్గ అభ్యర్థినే ఎమ్మెల్యేగా ఎన్నుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత, ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మైదుకూరు నియోజకవర్గం అభివృద్ధిపై కినుక వహించడం, శంకుస్థాపన చేసిన శిలాఫలకాలు ఇప్పటికీ వెక్కిరిస్తుండడం, ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై వ్యతిరేకత పుట్టాకు కలిసొచ్చేలా ఉంది. ఇవన్నీ ఒక ఎత్తయితే వరుసగా రెండు పర్యాయాలు గెలిచిన ఎవరికైనా మూడో పర్యాయం ఓటమి తప్పదనే గత చరిత్ర పునరావృత్తం అవక తప్పదని విశ్లేషకులు భావిస్తున్నారు. రెండు దఫాలుగా టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఓటమి చవిచూడడంతో ఈ ఎన్నికల్లో సానుభూతి కూడా గెలుపుపై ఓ కారణంగా చెప్పవచ్చు. వివరాల్లోకెళితే....

రాయలసీమకు నడిబొడ్డు, ఉద్యమాల గడ్డగా పేరొందిన మైదుకూరు నియోజకవర్గం 1955లో ఏర్పడింది. మొట్టమొదటి ఎమ్మెల్యేగా స్వాతంత్ర సమరయోధుడు బొమ్ము రామారెడ్డి గెలుపొందారు. పాతికేళ్ల వయసులోనే 1962లో రెండో ఎమ్మెల్యేగా విజయం పొందిన స్వతంత్ర అభ్యర్థి పాలకొలను నారాయణరెడ్డి పోరుమామిళ్ల వాసి. నియోజకవర్గానికి పలు దఫాలు మంత్రి పదవులు వరించినా నియోజకవర్గం ప్రజలు ఎవరికీ హాట్రిక్ ఇవ్వక పోవడంతో ప్రజా బలం సాధించాలంటే కత్తిమీద సాములాంటిదేనని నేతలు చెప్పేవారు. బలిజ సామాజిక వర్గీయులే గెలుపోటములను శాశించగలరని తెలుస్తోంది.

ప్రధాన నగరాలైన హైదరాబాదు, బొంబాయి, కలకత్తా, చెన్నై, బెంగుళూరు తదితర నగరాలకు అనుసంధానిస్తూ రాయలసీమ ప్రాంతాల ప్రధాన కూడలిగా మైదుకూరు నిలిచింది. ఇంతటి ఘన చరిత్ర కలిగిన నియోజకవర్గంలో ప్రస్తుతం టీడీపీ తరపున పుట్టా సుధాకర్ యాదవ్ బరిలో ఉండగా వైసీపీ తరపున సిట్టింగ్ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో అపవాదులు, ప్రజావ్యతిరేక విధానాలతో వ్యతిరేకత మూట కట్టుకున్న రఘురామిరెడ్డి ఎన్నికపై విశ్లేషకులు పలు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ స్థలాల ఆక్రమణలు, ఇసుక, మట్టి మాఫియా, కమీషన్ల పర్వం తోడై ఆయనపై ప్రజలకే కాదు ఆ పార్టీ నేతల్లోనే తీవ్ర అసంతృప్తి నెలకొంది. దాదాపు లక్ష ఎకరాల సాగు కోసం రాజోలి రిజర్వాయర్ నిర్మించేందుకు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అప్పట్లో శంకుస్థాపచేసినా ఆయన కుమారుడు ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నిర్మాణ పనులు చేపట్ట లేదు. అంతేకాదు పనుల కోసం శిలాఫలకం వేసినా ఇంత వరకూ గంప మట్టికూడా తీయలేదు. దీంతో రైతుల ఆశ నిరాశే అయ్యింది. ఇటీవల ఎన్నికల ప్రచారం నిమిత్తం మైదుకూరుకు వచ్చిన సీఎం జగన్ మళ్లీ అధికారం చేపట్టేందుకు రాజోలి జలాశయంపై అవే ప్రకటనలు వల్లెవేశారు. అనివార్య కారణాలతో నిర్మించలేక పోయానని తన నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించారు. ఈ దఫా అధికారం చేపట్టిన వెంటనే రాజోలి జలాశయాన్ని నిర్మిస్తానంటూ మరో సారి ప్రజలకు హామీ ఇచ్చారు.





పుట్టా సుధాకర్



రఘురామిరెడ్డి

రెండు సార్లు గెలుపు మూడోసారి..

1967 నుంచి ఇప్పటి వరకు జరిగిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసి న అభ్యర్థులు ఎవరైనా రెండు పర్యాయాలు గెలిస్తే మూడో సారి ఓడి పోవడం ఆనవాయితీగా వస్తోంది. 1967, 72లో శెట్టిపల్లె పెద్దనాగిరెడ్డి, 1978, 83, 89, 94, 2004, 2009లలో డీఎల్ రవీంద్రారెడ్డి గెలుపొందా రు. కాగా 2009, 2014 ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా శెట్టిపల్లె రఘురామి రెడ్డి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇప్పుడు జరిగే ఈ ఎన్నికల్లో ఆయన ఓటమి చవి చూడాల్సివుంటుందని నానుడి.

వైసీపీ స్వపక్షంలో వ్యతిరేకతతోనే టీడీపీ గెలుపు

ఎమ్మెల్యే రఘురామిరెడ్డిపై స్వపక్షంలోనే తీవ్ర వ్యతిరేకత ఉంది. రెండేళ్లగా మున్సిపల్ ఛైర్మన్ పనుల్లో భాగంగా ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వైసీపీ నుంచి బలమైన నేతలు బీపీ సుధాకర్, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ బీఎస్ శ్రీనివాసులు, జిల్లా పార్లమెంటరీ వైసీపీ కార్యదర్శి కూశెట్టి రాయుడు, వైసీపీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి తప్పెట శశిధర్ రెడ్డి తదితరులు టీడీపీలో చేరారు. దీంతో టీడీపీ గెలుపు సునాయాసమని చెప్పవచ్చు. రాష్ట్రంలో వైపీపీ గాలి వీస్తున్న సమయంలోనూ మైదుకూరు, బద్వేలు మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ విజయఢంకా మోగించింది. ఇప్పటికే బలిజ వర్గీయుల్లో బలమైన నేతలు పుట్టా సుధాకర్ గెలుపు కోసం కృషిచేస్తున్నారు. యాదవ కులస్థులు సైతం ఈ దఫా తమ వర్గీయుడిని గెలిపించాలని కృతనిశ్చయంతో ఉన్నారు. నియోజకవర్గంలో మొత్తం 2,11,855 ఓటర్లు ఉండగా అన్నివర్గాలు కలిసి సుమారు 80 శాతం మంది పుట్టాకు ఓటు వేసే అవకాశం ఉంది.

నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్, వైసీపీ అభ్యర్థి రఘురామిరెడ్డి బలాలు, బలహీనతలు పరిశీలిస్తే...

టీడీపీ పుట్టా సుధాకర్ యాదవ్ బలాలు

- ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటం
- టీటీడీ ఛైర్మన్‌గా ఉండగా దేవాలయాలకు సహకరించడం
- రెండు మార్లు ఓటమి చెందాడన్న సానుభూతి
- వైసీపీ నుంచి బలమైన నేతలు టీడీపీలో చేరడం
- అధికార పార్టీ దాడులపై కార్యకర్తలకు అండగా ఉండటం
- అవసరం ఉన్న వారిని ఆర్థికంగా ఆదుకోవడం
- టీడీపీ ప్రభుత్వంలో నియోజకవర్గం అభివృద్ధికి రూ.900 కోట్లు మంజూరు చేయించడం
- మైదుకూరు పరిధిలో చెరువులకు నీరు నింపేలా శాశ్వత జీవో తీసుకురావడం
- మైదుకూరు ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటు
- మున్సిపల్ పరిధిలో ఇంటింటికీ తాగునీటి సరఫరాకు రూ.89 కోట్లు మంజూరు చేయించడం

బలహీనతలు

- అందరినీ గుడ్డిగా నమ్మడం
- రాజకీయ అనుభవం లేక పోవడం
- తన సామాజిక వర్గానికి ప్రాధాన్యత ఇస్తున్నారనే అపవాదు

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి బలాలు

- జగన్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు
- స్థానికంగా అందుబాటులో ఉండడం

బలహీనతలు

- రాజోలి రిజర్వాయర్ నిర్మించలేక పోవడం
- తాగు, సాగునీటి కోసం కుందూనదిపై ఎత్తిపోతల పథకం చేపట్టక పోవడం
- పట్టణాభివృద్ధిలో వైఫల్యం
- పట్టణ సుందరీకరణలో నిర్లక్ష్యం
- వంద పడకల ఆస్పత్రి అమలుకు నోచుకోక పోవడం
- వైసీపీలో వ్యతిరేకత, బలమైన నేతలు పార్టీని వీడడం
- కేపీ ఉల్లి పరిశోధన సంస్థ, శీతల గిడ్డంగులు ఏర్పాటు చేయలేక పోవడం
- మైదుకూరు అభివృద్ధి, సందరీకరణ పనులు చేపట్టక పోగా రోడ్డు డివైడర్లు కొట్టేస్తున్నా మౌనం వహించడం
- స్వపక్షం నేతలకు పనులు ఇవ్వక పోవడం
- బలమైన నేతలు టీడీపీలోకి వెళుతున్నా నిరోధించలేక పోవడం
- కుమారుడు పలు విషయాల్లో జోక్యం చేసుకుంటున్నాడని వైసీపీ నేతలు చెబుతున్నా వారించకపోవడం.

సుందరీకరణ యూటర్న్



బస్టాండు రోడ్డులోని డివైడర్‌లో కనుమరుగైన చెట్లు

● శ్రీకాంత్‌రెడ్డి గారూ... అభివృద్ధి ఏమైంది సారూ....?
● పార్కింగ్ స్థలంగా మారిన గ్రాస్‌ల్యాండ్ ● కనుమరుగువుతున్న మొక్కలు
● విద్యుత్ స్తంభాలు తొలగించకుండానే సిమెంటు రోడ్డు వేశారు
● ఇదీ రాయచోటి మున్సిపాలిటీ సుందరీకరణ పనుల దుస్థితి



మోసం గురూ!

రాయచోటిటౌన్, మే5: స్పెషల్‌గ్రేడ్ మున్సిపాలిటీగా మార్చారు. ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి జగన్, నాలుగు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన గడికోట శ్రీకాంత్ రెడ్డి గొప్పగా ప్రకటించారు. సుందరీకరణ పనులు అంటూ ఐదేళ్ల పుణ్యకాలం గడిచిపోయినా పనులు చేసినట్లు ఎక్కడా కనిపించడం లేదు. కాలక్రమేణా పట్టణం అన్నమయ్య జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకుంది. ఇక అభివృద్ధి పరుగులు తీస్తుంది అనుకున్న పట్టణ ప్రజలకు నిరాశే మిగిలింది. రాయచోటి మున్సిపాలిటీ నుంచి గ్రేడ్-1 మున్సిపాలిటీగా, స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ అయినా అభివృద్ధి పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి. దీంతో పట్టణ ప్రజలు పట్టణ సుందీకరణపై అధికార పార్టీ నేతల వైఖరిని ఎండగడుతున్నారు.

కనిపించని సుందీకరణ పనులు

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో సుందీకరణ పనులు కనిపించడం లేదు. గతంలో ఎన్జీవో కాలనీలో ఏర్పాటు చేసిన డివైడరు మధ్యలో సుందరమైన మొక్కలు ఉండేవి. దాన్ని తొలగించి రోడ్డు వెడల్పు చేసి మరింత సుందరంగా డివైడర్ ఏర్పాటు చేసి కాలనీలో ఆహ్లాదకర వాతావరణాన్ని ఏర్పాటు చేస్తామన్న నేతల ప్రకటనలు కాగితాలపైనే నిలిచాయి. దీంతో ఎన్జీవో కాలనీ వాసులు అధికార పార్టీనేతల పనితీరుపై పెదవి విరుస్తున్నారు. నేతాజీ సర్కిల్ నుంచి బస్టాండు వరకు ఉత్తరం వైపున ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ ఏర్పాటు చేసి సిమెంటు రోడ్డు నిర్మించారు. దక్షిణం వైపున ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ ఏర్పాటు చేశారే కానీ రోడ్డు వేయకుండా విద్యుత్ స్తంభాలు తొలగిం చకుండా అలాగే వదిలేశారు. దీంతో వాహనదారు లు నిత్యం ట్రాఫిక్ సమస్యతో నానా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. విద్యుత్ స్తంభాలు రోడ్డు మధ్యలో ఉండడంతో స్థంభాలకు ఇటువైపు వాహ నాలు నిలబెట్టినప్పుడు ఆర్టీసీ బస్సులు, ఇతర పెద్ద వాహనాలు వెళ్లాలంటే సమస్యగా మారింది. నేతాజీ సర్కిల్ నుంచి బస్టాండు వరకు డివైడర్ మధ్యలో ఉన్న మొక్కలను సంరక్షించే నాధుడే కరువయ్యాడు. ఫలితంగా డివైడర్‌కు మధ్యలో రోజు రోజుకూ మొక్కలు కనుమరుగుతున్నాయి. దీంతో బస్టాండు రోడ్డు కళావిహీనంగా మారుతోంది.



వాహనాల పార్కింగ్‌గా మారిన గ్రాస్‌ల్యాండ్ స్థలం

పార్కింగ్ అడ్డాగా గ్రాస్‌ల్యాండ్ స్థలం

జాతీయ రహదారి పక్కన ఎస్ఎన్ కాలనీలో గ్రాస్‌ల్యాండ్ స్థలంలో చిరు వ్యాపారంతో కుటుంబాలను పోషించుకునే దుకా ణాలపై 2018లో మున్సిపల్ వైసీపీ పాలక వర్గం ఆధ్వర్యంలో ఆక్రమణలను తొలగించారు. సుమారు ఏడేళ్లు గడుస్తున్నా ఇంతవరకూ ఆస్థలంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ఆ స్థలం ప్రైవేటు వాహనాలకు పార్కింగ్‌గా మారింది. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రాస్‌ల్యాండ్ స్థలాన్ని పార్కుగా మార్చి పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తామని ప్రకటించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి వైసీపీ పాలన ముగిసినా ఆ స్థలం జోలికి వెళ్లకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైనా మున్సిపల్, జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక చొరవ చూసి గ్రాస్‌ల్యాండ్ స్థలాన్ని అభివృద్ధి చేసి పట్టణ ప్రజలకు పచ్చని ఆహ్లాదకర వాతావరణం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

సర్కిల్స్‌లో యూటర్న్ పనులు గాలికి....

పట్టణంలో అత్యంత రద్దీగా ఉండే ఠాణా సర్కిల్, నేతాజీ సర్కిల్ ప్రాంతాల్లో ట్రాఫిక్‌ను నియంత్రిం చేందుకు యూటర్న్ ఏర్పాటు చేయాలని ఆక్రమణలు తొలగించారు. ఎమ్మెల్యే చొరవతో మున్సిపల్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులు కలిసి చేసిన యూటర్న్ పనులు సైతం గాలికి వదిలేశారు. సిగ్నల్స్ వద్ద యూటర్న్ తీసుకోవాలనే ఉద్దేశంతో ఏడాది కిందటే ఆక్రమణలు తొలగించినా అక్కడ ఎలాగ్జిబిటి పనులు చేపట్టకపోవడంతో సర్కిల్స్‌లో కూడా వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో ఆక్రమణ తొలగించిన ప్రాంతంలో దుకాణా లు ఏర్పాటవడం, ఆక్రమణల తొలగింపు ప్రాంతం లో తిరిగి నిర్మాణాలు చేపడుతుండడంతో ట్రాఫిక్ సమస్య మళ్లీ మొదటికొచ్చే అవకాశాలు ఉన్నాయ ని పట్టణ ప్రజలు, వాహనదారులు వాపోతున్నారు. నేతాజీ సర్కిల్ వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం ఎడమైపున, కుడివైపున యూటర్న్ కోసం ఆక్రమణ తొలగించి ఏళ్ల గడిచాయి. ఇంతవరకూ పనులు చేపట్టకపోవడంతో రెండు వైపులా దుకాణాలు యధావిధిగా సాగుతున్నాయి. ఇప్పటికైనా మున్సిపల్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రత్యేక చొరవ చూపి ఠాణా సర్కిల్, నేతాజీ సర్కిల్ వద్ద యూటర్న్ కోసం ఆక్రమణలు తొలగించిన ప్రాంతంలో పనులు చేపట్టి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజ లు జిల్లా అధికారులను కోరుతున్నారు.

స్తంభాలు తొలగించకుండానే రోడ్డు

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లగా రాయచోటి మున్సిపాలిటీలో ఎటువంటి అభివృద్ధి పనులు చేపట్టని అధికార పార్టీ నేతలు ఎన్నికల సమీపిస్తుండడంతో ఆగమేఘాలపైన పలు ప్రాంతాల్లో కనీసం విద్యుత్ స్తంభాలు కూడా తొలగించకుండానే సిమెంటు రోడ్డు నిర్మాణం పనులు రాత్రి, పగలు తేడా లేకుండా చేపట్టారు. మదనపల్లె రోడ్డు నుంచి సుద్దల వాండ్లపల్లెకు వెళ్లే రోడ్డులో మధ్యలో ఉన్న విద్యుత్ స్థంభాలను తొలగించకుండానే ఆగమేఘాలపైన సిమెంటు రోడ్డు నిర్మాణం చేపట్టారు. దీంతో ఆ మార్గం గుండా భారీ వాహనాలు వెళ్లాలంటే విద్యుత్ స్తంభాలు అడ్డుగా నిలుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సిమెంటు రోడ్లు వేసినా సరైన క్యూరింగ్ కూడా చేసిన దాఖలాలు మనకు కనిపించడం లేదు. దీనికి తోడు ఎన్నికల కోడ్ ఉన్నప్పటికీ ఇటీవల రెండు రోజుల కిందట పట్టణంలోని భట్టువీధి, వాసవీ గ్రాఫిక్స్ వీధి తదితర ప్రాంతాల్లో సిమెంటు రోడ్డు నిర్మాణాలను చేపట్టారు. నిత్యం అధికారులు పట్టణంలో తిరుతున్నా ఇలాంటి సమస్యలు వారికి కనిపించినట్లు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.



బస్టాండు రోడ్డులో విద్యుత్ స్తంభాలు తొలగించకుండా వదిలేసిన దృశ్యం



సుద్దలవాండ్లపల్లె రోడ్డులో స్థంభాలు తొలగించకుండానే వేసిన సిమెంటు రోడ్డు



ఎన్జీఓ కాలనీలో డివైడర్‌ను తొలగించి పనులు చేపట్టకుండా వదిలేసిన దృశ్యం

ఒక్క ఓటే కదా ...

ఒక్క ఓటు అంటూ నిర్లక్ష్యం తగదు

● దేశంలో సింగిల్ డిజిట్ మెజార్టీతో ఇద్దరు ఎంపీల గెలుపు
● రాష్ట్రం నుంచి కొణతాల రామకృష్ణ



కలికిరి, మే 5: మన ఒక ఓటుతో మునిగేదేమీ లేదని, ఎవరంతకు వారు నిర్లిప్తంగా వుండిపోతారు గానీ చాలా ఎన్నికల్లో ఆ ఒక ఓటే అభ్యర్థుల కొంప ముంచుతుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో అయితే గతంలో ఒక అభ్యర్థి తన సొంత ఓటు వేసుకోకుండా నిర్లక్ష్యం చేసి ఓడియిన దృష్టాంతాలూ వున్నాయి. వేలల్లో ఓట్లుండే ఇలాంటి చిన్న ఎన్నికల్లోనే కాదు లక్షల ఓట్లుండే ఎంపీ ఎన్నికల్లో సైతం ప్రతి ఓటూ నిర్ణయాత్మక మవుతుందని చెప్పే రెండు ఉదంతాలున్నాయి. 1962 నుంచి పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు కేవలం 9 ఓట్ల తేడాతో విజయం సాధించారంటే ఆశ్చర్యకరమే కదా! ఉమ్మడి ఏపీలో 1989లో అనకాపల్లి ఎంపీ స్థానానికి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన కొణతాల రామకృష్ణ కేవలం 9 ఓట్ల మెజార్టీతో గట్టున పడ్డారు. ఈ ఎన్నికల్లో రామకృష్ణకు 2,99,109 ఓట్లు రాగా టీడీపీ అభ్యర్థి అప్పల నరసింహంకు 2,99,100 ఓట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి వీసం సన్యాసి నాయుడుకు 35,388 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం కొణతాల రామకృష్ణ అనకాపల్లి నుంచే అసెంబ్లీ అభ్యర్థిగా జనసేన తరపున పోటీలో వున్నారు. 1998లో బీహార్‌లోని రాజ్‌మహల్ ఎంపీ స్థానం నుంచి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సోమ్ మరాండీ కూడా కేవలం 9 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మరాండీకి 1,98,889 ఓట్లు రాగా ఆయన సమీప కాంగ్రెస్ అభ్యర్థి థామస్ హన్స్‌డా 1,98,880 ఓట్లు సాధించారు. ఇక్కడ జార్ఖండ్ ముక్తి మోర్చా అభ్యర్థి సిమోన్ మరాండీ 1,50,104 ఓట్లు, సీపీఎం అభ్యర్థి జ్యోతిన్ సోరెన్ 23,359 సాధించగా మిగిలిన ఏడుగురు ఇండిపెండెంట్లు కలి సి 14,285 ఓట్లు సాధించారు. ఇప్పటి వరకూ లోక్ సభ ఎన్నికల్లో అత్యంత అల్ప మెజార్టీ అందులోనూ సింగిల్ డిజిట్‌తో గెలుపొందిన వారు కొణతాల రామకృష్ణ, సోమ్ మరాండీ మాత్రమే ఉన్నారు.

తెలుసుకోండి.....

ప్రచారానికి పరిమితులు ఉన్నాయి



కడప (ఎర్రముక్కపల్లె), మే5: ఎన్నికల్లో పర్యావరణ చట్టాలు, నిబంధనలను నేతలంతా పాటించాలి. మైకుల గోలతో హోరెత్తిస్తే చట్టం తన పని తాను చేసుకుంటుంది. డీజే సౌండ్, పెద్దపెద్ద స్పీకర్లతో గోల చేస్తే శబ్ధ కాలుష్యం కింద చేతులు పెడతామని అధికారులు చెబుతున్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఏఏ ప్రాంతాల్లో ఎంత శబ్ధం అనుమతిస్తారనే వివరాలిలా ఉన్నాయి. ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానా, జైలు శిక్ష పడే అవకాశం ఉంది. నివాస ప్రాంతాల్లో 45 నుంచి 55 డెసిబుల్స్ శబ్ధ తీవ్రత ఉండాలి. వైద్యశాలలు, విద్యాలయాలు, న్యాయస్థానాల సమీపంలో 40 నుంచి 50, వ్యాపార ప్రాంతాల్లో 55 నుంచి 65, పారిశ్రామిక ప్రాంతాల్లో 70 నుంచి 75 డెసిబుల్స్ మించి శబ్ధం చేయకూడదు.

గతంలో 21 ఏళ్లకు మాత్రమే ఓటు హక్కు!

కలికిరి, మే 5: దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మొదటిసారిగా 25 అక్టోబరు 1951, 21 ఫిబ్రవరి 1952 మధ్య సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పటి నుంచి ఓటు వేసేందుకు కనీస వయసు 21 ఏళ్లుగా వుండేది. అంటే 21 సంవత్సరాలు నిండిన వారు మాత్రమే ఓటు వేసేందుకు అర్హులు. ఈ విధానం 1985 ఎన్నికల వరకూ కొనసాగింది. తరువాత రాజీవ్ గాంధీ ప్రదానిగా వున్న రోజుల్లో 1988లో 61వ రాజ్యాంగ సవరణ ద్వారా 18 ఏళ్లకు ఓటు హక్కు కల్పించారు. 1989 ఎన్నికల నుంచి ఈ కొత్త విధానం అమల్లోకి వచ్చింది. దీంతో 18 ఏళ్ల నిండిన యువతీ యువకులందరికీ ఓటర్ల జాబితాలో చోటు లభించింది. యువ ఓటర్లు ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎంపికలో క్రియాశీలకమైన నిర్ణయాత్మక పాత్ర పోషించడం ఆరంభమైంది.

ఆర్భాటపు హామీ ... నెరవేరలేదేమీ...



ముద్దనూరు మే5:జగనన్న సీఎం అయితే శెట్టివారిపల్లె గ్రామాన్ని గండికోట ప్రాజెక్టు బ్యాక్ వాటర్ మునక కింద చేర్చి, పరిహారం అందేలా చేస్తామని వైసీపీని గెలిపించాలని ఎంపీ అవినాష్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి గత ఎన్నికల సమయంలో ఆర్భాటంగా గ్రామస్థులకు హామీ ఇచ్చారు. అవి మాటలకే పరిమితమయ్యాయి. వివరాల్లోకి వెళితే... శెట్టివారిపల్లె గండికోట ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌కు అతి చేరువలో ఉంది. అంతేకాకుండా గాలేరు-నగిరి కాల్వ గ్రామం ముందు నుంచి ఏర్పాటు చేశారు. గ్రామం కూడా నేషనల్ హైవే కు 2కిలో మీటర్ల దూరంలో నున్న కొండ ప్రాంతంలో ఉంది. ఈగ్రామానికి వెళ్లాలంటే రహదారి కూడా సక్రమంగా లేదు. రైల్వే వంతెన కింది నుంచి వెళ్లాలి. వర్షం పడితే రైల్వే బ్రిడ్జి కింద చేరిన వర్షపు నీటితో ప్రజలు ఇబ్బందులు పడక తప్పదు. ఊర్లోకి వెళ్లేందుకు గాలేరు-నగిరి కాల్వపై ఉన్న వంతెన వర్షాకాలంలో తెగితే గ్రామంలోకి వెళ్లడం కష్టంగా ఉంటుంది. ప్రస్తుతం కాల్వపై నున్న వంతెన పరిస్థితి అధ్వాన్నంగా ఉందని, గ్రామం కొండప్రాంతంలో ఉండడం, బ్యాక్ వాటర్ దగ్గరగా ఉండడంతో చిరుతపులి సంచారం కూడా ఎక్కువగా ఉంది. రెండేళ్ల కిందట చిరుతపులి పిల్ల గ్రామ సమీప పొలాల వద్దకు వచ్చి విద్యుత్ తీగలు తగిలి మృతి చెందింది. అప్పుడప్పుడూ పొలాల్లో చిరుత జాడలు కన్పిస్తుంటాయని గ్రామస్థులు వాపోతున్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రజల అవస్థలను గుర్తించి శెట్టి వారిపల్లె గ్రామాన్ని గండికోట బ్యాక్ వాటర్ ముంపు కింద ప్రకటించారు. ఏరియల్ సర్వే, అవార్డు కూడా అయ్యిందని ప్రజలు తెలిపారు. అయితే గ్రామంలో కొందరు ఇళ్ల సర్వేలో అవకతవకలు జరిగాయని అధికారులకు ఫిర్యాదు చేయడం నిలిచిపోయిందన్నారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల ముందు వైసీపీ నేతలు శెట్టివారిపల్లెను ముంపు గ్రామంగా ప్రకటిస్తామని గ్రామంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆర్భాటంగా రూ.10లక్షలు ప్యాకేజీ ఇస్తామని హామీ ఇచ్చారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఏర్పడినా ముంపు మాటే ఎత్తలేదన్నారు. ప్రజల సమస్యలను కూడా పట్టించుకోలేదన్నారు. వచ్చే ప్రభుత్వమైనా గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



గాలేరు, నగిరి కాల్వ బ్రిడ్జి పక్కన మట్టి కోతను చూపిస్తున్న ప్రజలు

ముంపు మాటేలేదు

గ్రామాన్ని గండికోట బ్యాక్ వాటర్ ముంపు కింద చేరుస్తామని ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదీర్‌రెడ్డి హామీ ఇచ్చారు.గెలిచిన తరువాత ఇచ్చిన హామీ గురించి పట్టించుకోలేదు. ముంపు మాటేలేదు.

లక్ష్మీనారాయణ, శెట్టివారిపల్లె

బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నాం

మా గ్రామంలోకి వెళ్లాలంటే దారే సరిగాలేదు. వర్షం పడితే కాల్వపై ఉన్న బ్రిడ్జి పక్కనున్న మట్టి కుంగి పడి వెళ్లేందుకు దారిలేకుండా పోతుంది. ఎన్నికల ముందు నేతలు ఇచ్చిన హామీలు వట్టిమాటలు. చిరుత పులి సంచారంపై బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నాం.

చీమల నారాయణరెడ్డి, శెట్టివారిపల్లె

మదనపల్లెకు 11 మందితో సమన్వయ కమిటీ

●ఎన్డీఏ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు

మదనపల్లె టౌన్, మే 5: మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గంలో అందరు టీడీపీ నాయకులను సమన్వయ పరచి ఎన్నికల నిర్వహణ చేయాలని టీడీపీ అధిష్టానం ఆదేశాలతో 11 మందితో సమన్వయ కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, బీజేపీ అధ్యక్షుడు సాయిలోకేశ్, జనసేన అధ్యక్షుడు శ్రీనివాసరాజు సంయుక్తంగా ఆదివారం మదనపల్లె పట్టణంలోని దేవతానగర్‌లోని టీడీపీ పార్లమెంట్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ మదనపల్లె వైసీపీ నాయకుల కుట్రలు, కుయుక్తులను తిప్పికొట్టేందుకు 11 మందితో సమన్వయ కమిటీ వేశామన్నారు. ఇందులో టీడీపీ నుంచి జగన్ మోహన్‌రాజు, దొమ్మలపాటి రమేశ్, రాటకొండ బాబురెడ్డి, శ్రీరామ్‌చినబాబు, దేవరింటి శ్రీనివాసులు, బీజేపీ నుంచి ఆకుల కృష్ణమూర్తి, యల్లంపల్లె ప్రశాంత్, బండి ఆనంద్, జనసేన నుంచి గంగారపు రాందాస్‌చౌదరి, జంగాల శివరామ్, ఎస్‌డీపీ ప్రసాద్‌లను నియమించామన్నారు. వారందరిని కో ఆర్డినేటర్ చమర్తి సురేష్‌రాజు సమన్వం చేసుకుని ఎన్నికల దాకా పనిచేస్తారన్నారు. ఎన్‌డీఏ అభ్యర్థులైన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి కమలం గుర్తుకు, షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అభ్యర్థి షాజహాన్‌బాషా, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేశ్, గంగారపు రాందాస్‌చౌదరి మాట్లాడారు.

టీడీపీ పాలనలో బీసీలకు పెద్దపీట



మాట్లాడుతున్న కృష్ణమూర్తి

రామసముద్రం, మే 5: తెలుగుదేశం పార్టీ పాలనలో చంద్రబాబు నాయుడు బీసీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి ఆర్థిక అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, వాల్మీకి సంఘ అధ్యక్షుడు పొదల నరసింహులు పేర్కొన్నారు. రామసముద్రం మండలం పెద్దకురప్పల్లె పంచాయతీ మట్లవారిపల్లెలో ఆదివారం నిర్వహించిన బీసీ ఆత్మీయ సమ్మేళన సదస్సులో వారు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కృష్ణమూర్తి మాట్లాడుతూ వైసీపీ ఐదేళ్ల పాలనలో బీసీ కార్పొరేషన్‌కు ఎటువంటి నిధులు మంజూరు చేయకుండా బీసీలకు తీరని అన్యాయం చేసిందని, అందుకే ఎన్నికల్లో వైసీపీని ఓడించి బీసీలంతా టీడీపీని గెలిపించాలని ఆయన కోరారు. పొదల నరసింహులు మాట్లాడుతూ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని చెప్పి తమ చిరకాల కోరిక తీర్చుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌గౌడు, బీసీ నాయకులు జి.గంగరాజు, కొండూరు నారాయణరెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, శ్రీనాథ్, రామచంద్ర, రెడ్డెప్ప, రెడ్డిశేఖర్, వేణుగోపాల్, శివ, సీనప్ప, రామకృష్ణ, గంగాధర్, గోపాలకృష్ణ, తిమ్మప్ప, శ్రీరాములు, రాజారెడ్డి, శంకర, వెంకటేసు, రమేష్, మైనార్టీ నాయకులు ఒంటెల అల్తాఫ్, జావీద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్

●మదనపల్లెలో 72,25శాతం, పీలేరులో 67.8 శాతం ఓటింగ్ ● ఫెసిలిటేషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ అభిషిక్త్ కిశోర్



పీలేరు పోస్టల్ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఉద్యోగులు



కేంద్రాన్ని సందర్శించిన నల్లారి కిశోర్ కుమార్ రెడ్డి



మదనపల్లె పోలింగ్ కేంద్రంలో బారులు తీరిన ఉద్యోగ ఓటర్లు



:పోస్టల్‌బ్యాలెట్ పోలింగ్‌ను పరిశీలిస్తున్న దొమ్మలపాటి రమేశ్, అభ్యర్థి షాజహాన్‌బాషా



తంబళ్లపల్లెలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం బారులు తీరిన ఓటర్లు

పీలేరు, మే 5: సార్వత్రిక ఎన్నికలలో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖల ఉద్యోగులకు ఎన్నికల కమిషన్ కల్పించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ తొలిరోజైన ఆదివారం ప్రశాంతంగా జరిగింది. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 2507 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం పొందగా, వారిలో ఆదివారం పీలేరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రంలో 1702 మంది తమ ఓటు హక్కు వినియో గించుకున్నారు. మిగిలిన వారు 6, 7, 8 తేదీల్లో తమ ఓటు హక్కు వినియోగించుకోవచ్చని పీలేరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ వెల్లడించారు. ఎన్నికల సంఘం తొలిసారి ప్రవేశ పెట్టిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా ఫెసిలిటేషన్ కేంద్రం ఏర్పాటు చేసిన పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఓటు హక్కు వినియోగించుకునేం దుకు వచ్చే ఉద్యోగుల కోసం జూనియర్ కళాశాలలో ఏడు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పోలింగ్ ప్రారంభమైన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉద్యోగులు పెద్దఎ త్తున తరలి రావడంతో రద్దీ నెలకొంది. ఎన్నికల కమిషన్ నిర్దేశించిన సమయం సాయంత్రం 5 గంటల తరువాత పోలీసులు ఎవరినీ పోలింగ్ కేంద్రంలోని అనుమతించలేదు. అప్పటికే క్యూ లైన్‌లలో ఉన్న వారిని మాత్రం ఓటు హక్కు వినియోగించుకునేం దుకు అను మతించారు. ఫెసిలిటేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ ఆదివారం మధ్యాహ్నం సందర్శించి ఏర్పాట్లు, పోలింగ్ జరుగుతున్న తీరుపై ఆర్‌వో ఫర్మాన్ అహ్మద్‌ను అడిగి తెలుసుకున్నారు. అక్కడు న్న ఉద్యోగులకు ఉన్న పలు అనుమానాలను నివృత్తి చేశారు. పోలింగ్ కేంద్రాన్ని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్ కుమా ర్ రెడ్డి, ఆయన తనయుడు నల్లారి అమరనాథరెడ్డి సందర్శించి పోలింగ్ జరుగుతున్న తీరును తమ ఏజెంట్ల ద్వారా తెలుసుకు న్నారు. పోలింగ్ కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉద్యోగుల్లో అసహనం

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు వచ్చిన చాలా మంది పోలింగ్ కేంద్రంలో ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనల పట్ల అసహనం వ్యక్తం చేశారు. ఎన్నికల విధుల్లో పాల్గొనాలని ఆదేశాలు అందిన ఉద్యో గులందరికీ పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించిన ఎన్నికల సంఘం దానిని మరలా పోలింగ్ కేంద్రంలో నిర్ధారించే ప్రక్రియ చేపట్టింది. అందులో భాగంగా ప్రతి ఉద్యోగీ తన శాఖ గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఎపిక్ ఓటరు కార్డు అందజేయడమే ఎన్నికల సంఘం అందించిన ఆదేశం అందుకున్న వ్యక్తి ఇతనేనని నిర్ధారిస్తూ మరో వ్యక్తి దగ్గర సాక్షి సంతకం చేయించాల్సి వచ్చింది. అంతే కాకుండా ఫారం-12ను నింపిన తరువాత దానిని అక్కడే ఉన్న గజిటెడ్ హోదా కలిగిన అధికారితో ధృవీకరణ చేయించిన తరువాత పోలింగ్ కోసం క్యూలో నిలుచోవాల్సి వచ్చింది. ఈ ప్రక్రియ ఒక్కో వ్యక్తికి సుమారు 20 నిమిషాల నుంచి 45 నిమిషాలు పట్టడంతో చాలా మంది ఉద్యోగులు అసహనం వ్యక్తం చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఈ ప్రక్రియ కారణంగా తీవ్ర ఇబ్బందిప డ్డారు. కొంత మంది అవన్నీ చేయలేక ఓటు హక్కు మరోరోజు విని యోగించుకుందామని వెనుదిరిగారు.

ప్రలోభాలకు తెరలేపిన వైసీపీ

పోస్టల్ బ్యాలెట్లలో ఆధిక్యత సంపాదించాలన్న లక్ష్యంతో వైసీపీ నాయకులు ఉద్యోగులకు ప్రలోభాల పర్వం ప్రారంభించారు. పోస్టల్ బ్యాలెట్ సదుపాయం పొందిన ఉద్యోగుల జాబితాను సంపాదించి శనివారం రాత్రి నుంచి వారిని ఫోన్లు, వారి ప్రాంతాల్లోని స్థానిక నాయకుల ద్వారా సంప్రదించారు. అలా ఒక్కో ఓటరుకు రూ.3 వేలు అందజేస్తున్నామని, డిజిటల్ పేమెంట్ ద్వారానైనా, లేక నేరు గానైనా నగదు అందజేస్తామని ఆశ చూపారు. కొంత మందికి స్థాని క బార్‌లో ఆదివారం ఉదయం నుంచి రాత్రి వరకు మందు పార్టీ ఏర్పాటు చేసినట్లు సమాచారం. అయితే చాలా మంది ఉద్యోగులు తమ వివరాలు అందజేసేందుకు నిరాకరించడమే కాకుండా అత్యు త్సాహంతో వైసీపీ నాయకులు తమకు పంపిన డబ్బును సైతం వెనక్కు పంపినట్లు తెలిసింది.

ఒకరి ఓటు మరొకరు వేయడంపై ఆర్‌వో ఆగ్రహం

సాధారణ ఎన్నికల్లో జరిగే మాదిరిగానే ఆదివారం పీలేరులో జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లోనూ పొరపాటు జరిగింది. ఒకే పేరుతో ఉన్న ఇద్దరు ఉద్యోగుల విషయంలో అధికారులు పొరపాటు చేశారు. పీలేరు పట్టణంలో ప్రభుత్వ ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న రజినికి ఏపీవోగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఎన్నికల సంఘం ఆదే శాలు జారీ చేయడమే కాకుండా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించింది. సంబంధిత పత్రాలు తీసుకుని ఫెసిలిటేషన్ కేంద్రానికి వచ్చిన ఆమెకు తన ఓటు అప్పటికే పోల్ అయిపోయినట్లు తెలిసి ఆశ్చర్యపోయింది. అదే పేరు కలిగి, ఓపీవోగా విధులు నిర్వర్తించే మరో మహిళకు ఆమె ఓటు ఇచ్చేసినట్లు అధికారులు కనుగొన్నారు. దీంతో ఆమె ఆ విషయాన్ని పోలింగ్ కేంద్రం సందర్శనకు వచ్చిన జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిశోర్‌తోపాటు ఆర్‌వో ఫర్మాన్ అహ్మద్ దృష్టికి తీసుకెళ్లింది. దీంతో సమగ్రంగా విచారించిన ఆర్‌వో జరిగిన తప్పి దాన్ని కనుగొని అలసత్వంగా వ్యవహరించిన అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు రజనీకి ఓటు హక్కు కల్పిస్తామని ఆర్వో వివరించారు.

మదనపల్లెలో 72,25శాతం పోస్టల్ బ్యాలెట్ల పోలింగ్

మదనపల్లె టౌన్, మే 5: మదనపల్లె అసెంబ్లీ నియోజకవర్గం, రాజంపేట పార్లమెంట్‌కు సంబంధించి పోస్టల్‌బ్యాలెట్ల ఓటింగ్ తొలి రోజున 72..25 శాతం పోలయ్యాయి. ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్థానిక బీటీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులు ఓటుహక్కు వినియోగించుకున్నారు. మొత్తం 10 పోలింగ్ బూత్‌లలో 3486 మంది పోస్టల్ ఓట్లు వేయాల్సి వుండగా తొలి రోజున పీవోలు,, ఏపీవో, ఓపీవో విధులు కేటాయించిన వారు ఓట్లు వేశారు. ఉదయం మందకొడిగా సాగిన పోలింగ్ మధ్యాహ్నంపైన పుంజుకుంది. చాలా మంది ఉద్యోగులు సరైన పత్రాలు తీసుకురాకపోవడంతో ఎన్నికల అధికారుల సూచన లమేరకు ఇంటికెళ్లి మళ్లీ పత్రాలు తీసుకొచ్చి ఓట్లు వేశారు. కాగా టీడీపీ తరపున అభ్యర్థి షాజహాన్‌బాషా, మాజీ ఎమ్మెల్యే దొమ్మల పాటి రమేశ్ రిలయన్స్‌మార్ట్ ఎదుట నిల్చుని ఓటర్లను అభ్యర్థిం చారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్ బాగుండాలంటే సరైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. మొత్తానికి తొలిరోజున 1906 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.

తంబళ్లపల్లె ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు

కురబలకోట, మే 5: తంబళ్లపల్లె నియోజకవర్గానికి సంబంధించి మండలంలోని అంగళ్లులో నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఎన్నికలు ఆదివారం ప్రశాం తంగా జరిగాయి. నియోజకవర్గ వ్యాప్తంగా 1504 మంది ఓటర్లకు గానూ 998 మంది ఓటు హక్కును వినియో గించుకున్నారు. కాగా ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తును నిర్వహించారు.

ప్రజల ఆస్తులపై బొమ్మల పిచ్చేంటి..?



వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లె ప్రచారంలో మాట్లాడుతున్న నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి



కలికిరిలో ప్రచారం చేస్తున్న తనూజా రెడ్డి డాక్టర్ షమారెడ్డి

వాల్మీకిపురం, మే 5: ప్రజల ఆస్తులపై సైతం సైకో సీఎం తన ఫొటోలను వేసుకుని ఏవో తన సొంత ఆస్తులాగా పిచ్చిపట్టి ప్రచారం చేసుకుంటున్నాడని వచ్చే ఎన్నికల్లో సైకో జగన్‌ను ప్రజలు ఇంటికి పంపడం ఖాయమని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి విమర్శించారు. ఆదివారం వాల్మీకిపురం మండలంలోని మంచూరు, శాకంవారిపల్లె, తాటిగుంటపల్లె, కొత్తపల్లె, మూరేవాండ్లపల్లె, తదితర ప్రాంతాలలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని మంచూరు గ్రామ పంచాయతీ పరిధిలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తక్షణం మంచి పరిశ్రమను తీసుకొచ్చి ఉపాధి కల్పన దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నాన్న నల్లారి అమరనాథరెడ్డి కాలం నుంచి కూడా నిత్యం ప్రజల కోసమే పాటుపడ్డామని తన అన్న నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశామన్నారు. ప్రజలు తమను బాగా ఆదరిస్తున్నారని ఇదే ఆదరణ 13న జరిగే పోలింగ్ నందు తనకు సైకిల్ గుర్తుపై, రాజంపేట ఎంపీగా నిలబడిన తన అన్న కిరణ్‌కుమార్‌రెడ్డికి కమలం గుర్తుపై ఓట్లు వేసి ప్రజలంతా దీవిస్తే పీలేరు నియోజకవర్గాన్ని మరింత చక్కగా అభివృద్ధి జరిగేలా చూస్తామన్నారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కంభం నిరంజన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ సర్పంచ్ సురేష్‌కుమార్‌రెడ్డి, పీలేరు పార్టీ మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్‌బాషా, నాయకులు ప్రసాద్‌రెడ్డి, శేషాద్రిరెడ్డి, బీజేపీ, జనసేన, టీడీపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా కూటమి ముమ్మర ప్రచారం

కలికిరి, మే 5: మండలంలో కూటమి ఇంటింటి ప్రచారాన్ని ఉధృతం చేసింది. పీలేరు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనూజా రెడ్డి, కోడలు డాక్టర్ షమా రెడ్డి ఆదివారం పత్తేగడ పంచాయతీలోని వివిధ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. సూపర్ సిక్స్ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను పంచిపెట్టారు. ఎంపీగా కిరణ్‌కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యేగా కిశోర్‌కుమార్ రెడ్డిని గెలిపించాల్సిందిగా కోరారు. ఇక మాజీ ఎంపీపీ నల్లారి ఆనంద రెడ్డి, మాజీ జడ్పీటీసీ నల్లారి చంద్రకుమార్ రెడ్డి, మాజీ సర్పంచు నల్లారి లక్ష్మీకర్ రెడ్డి ఆదివారం మేడికుర్తి పంచాయతీలో ప్రచారం నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల మేనల్లుడు యర్రదొడ్డి అద్వైయ్ జిష్ణురెడ్డి స్థానిక టీడీపీ నాయకులతో కలిసి అద్దవారిపల్లె పంచాయతీలో ఇంటింటి ప్రచారం చేశారు. మాజీ సర్పంచులు వెంకట్రమణ, వెంకటరమణా చారి, స్వామి, సుబ్బయ, మున్వర్ పాల్గొన్నారు. గుట్టపాళెం మాజీ సర్పంచు కేవీరెడ్డి పలు గ్రామాల్లో ప్రచారం చేశారు.

పాత్రికేయుడిపై పోలీసు దాడి

కురబలకోట, మే 5: విధులు నిర్వహిస్తున్న పాత్రికేయుడిపై పోలీసుల దాడి చేసిన సంఘటన ఆదివారం మండలంలో జరిగింది. ఆదివారం టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడి మండలంలోని అంగళ్ళులో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమం కవరేజ్ చేయడానికి వెళ్ళిన పాత్రికేయుడు నాగరాజుపై హరిబాబు అనే పోలీసు దాడి చేయడంతో పాటుగా దురుసుగా ప్రవర్తించాడు. అంతే కాకుండా అతని వద్దనున్న సెల్ ఫోన్ లాక్కొని నేలపై కొట్టి ధ్వంసం చేశాడు. అతనిపై చర్యలు తీసుకోవాలని పలువురు విలేకరులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు.

రెడ్డెమ్మకు ప్రత్యేక పూజలు



అలంకరణలో అమ్మవారు

గుర్రంకొండ, మే 5:గుర్రంకొండ మండలంలోని చెర్లోపల్లెలో కొలువైన రెడ్డెమ్మకొండ ఆలయంలో ఆదివారం అమ్మవారికి అర్చకు లు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయంలో అమ్మవారు సంతానలక్ష్మీగా ప్రసిద్ధి చెందారు. ఇందులో భాగంగా ఆలయంలో ఉదయాన్నే అర్చన, పంచామృ తాభిషేకం, విశేష పూజలను చేశారు. అనంతరం అమ్మవారిని పరిమళభరిత పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చారు. అమ్మవారి కృపతో సంతానం పొందిన మహిళలు మొక్కులు తీర్చుకోవడానికి ఆలయానికి రావడంతో రద్దీగా మారాయి. భక్తులకు తీర్థప్రసాదాల నుంచి అందజేశారు.

జగన్ మళ్లీ గెలిస్తే రాష్ట్రం అధోగతే..

బి.కొత్తకోట, మే5: రాష్ట్రంలో మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ తులసిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం బి.కొత్తకోట పట్టణంలోని బెంగళూరు రోడ్డునుంచి జ్యోతిచౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో జగన్ 8లక్షల కోట్లు అప్పు చేశారన్నారు. ప్రత్యేకంగా తంబళ్లపల్లె, పుంగనూరు లలో చూస్తే తాలిబన్ల పాలన కంటే ఘోరంగా రౌడీ రాజ్యం నడుస్తోందన్నారు. తంబళ్లపల్లె అభ్యర్థి ఎంయన్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లెలో అరాచకపాలన అంతం కోసం వైసీపీని తరిమి కొట్టి కాంగ్రెస్‌పార్టీ ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కెకె రెడ్డి, సాయిరెడ్డి అతోపాటు సీపీఐ నాయకులు మనోహర్‌రెడ్డి, బషీర్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఉమ్మడి మహాసభను విజయవంతం చేయండి

నిమ్మనపల్లి, మే 5: మండలంలోని స్థానిక బస్టాండు సమీపంలో సోమవారం నిర్వహించే ఉమ్మడి ఎన్నికల మహాసభను విజయవతం చేయాలని మాజీ ఎంపీపీ రెడ్డెప్పరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం జరిగే ఎన్నికల మహసభకు మాజీ ముఖ్యమంత్రి, రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి, మదనపల్లి నియోజకవర్గ కూటమి అభ్యర్థి షాజహాన్‌బాషాతో పాటు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు ఎన్నికల మహసభకు రానున్నట్లు తెలిపారు. అదే విధంగా మండలంలోని మాజీ జడ్పీటీలు, ఎంపీపీలు. మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, బీజేపీ, జనసేన కార్యకర్తలు పెద్ద ఎత్తున హజరై మహాసభను విజయవతం చేయాలని పిలుపునిచ్చారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

కలకడ, మే 5:మనస్థాపంతో ఉరేసుకున్న మహిళ(48) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హెచ్‌సీ రమేష్‌బాబు తెలిపారు. ఆయన వివరాల మేరకు మండలంలోని కదిరాయచెరువు పంచాయతీ బొంతలవారిపల్లెకు చెందిన మల్లికార్జున భార్య అదెమ్మ గత నెల 29న కుటుంబ కలహాలతో మనస్థాపం చెంది ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయా ఆసుపత్రిలో చేర్పించారు. బాధితురాలు చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందిందన్నారు. మృతురాలి కుమారుడు గంగాధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

చంద్రబాబును కలిసిన తంబళ్లపల్లె టీడీపీ నేతలు



చంద్రబాబును సత్కరిస్తున్న జయచంద్రారెడ్డి దంపతులు

కురబలకోట, మే 5: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడిని పలువురు టీడీపీ నేతలు ఆదివారం కలిశారు. మండలంలోని అంగళ్లులో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో విచ్చేసిన ఆయనను తంబళ్లపల్లె టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి, ఆయన ఆయన భార్య కల్పనా రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీష్‌తో పాటుగా తంబళ్లపల్లె, మదనపల్లెకు చెందిన పలువురు నేతలు కలిశారు. ఎన్నికల్లో టీడీపీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాల ని సూచించారు.

చంద్రబాబు సభకు తరలి వెళ్లిన నాయకులు



చంద్రబాబును కలిసిన వేమన సతీష్

తంబళ్లపల్లి, మే 5: కురబలకోట మండలం అంగళ్లలో ఆదివారం జరిగిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రజాగళం సమావేశానికి తంబళ్లపల్లి మండలంలోని నలుమూల నుంచి కూటమి నాయకులు తరలివెళ్లారు. ఆదివారం ఉదయం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కార్లు, జీపులు, బస్సుల్లో ఉత్సాహంగా నినాదాలు చేసుకుంటూ సభకు తరలివెళ్లారు.

రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమికి ఓటు వేయండి



తంబళ్లపల్లెలో ప్రచారం చేస్తున్న జయచంద్రారెడ్డి సతీమణి కల్పనారెడ్డి

తంబళ్లపల్లి, మే 5: రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులకి ఓటేసి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సతీమణి కల్పనారెడ్డి కోరారు. ఆదివారం మండలంలోని గోపిదిన్నె పంచాయతీలో విజయ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరిగి కూటమి మేనిఫెస్టోను ఓటర్లకు వివరించారు. రాబోవు ఎన్నికలలో కూటమి అభ్యర్థులను ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, గ్రామ అధ్యక్షుడు రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటరెడ్డి, వార్డు సభ్యుడు జగ దీష్, ఎమ్మార్పీఎస్ నాయకులు భాస్కర్, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం

పెద్దమండ్యం, మే 5: సార్వత్రిక ఎన్నికలలో కూటమి మేనిఫెస్టోని ఇంటింటికి తీసుకెళ్లి విస్తృత ప్రచారం కల్పించాలని పెద్దమండ్యం మండలం కలిచెర్ల గ్రామ టీడీపీ కమిటీ అధ్యక్షుడు బెజవాడ శేషాద్రి పేర్కొన్నారు. మండలంలో ఆదివారం ఆయన ఎన్‌డీఏ అభ్యర్థులను గెలుపు కోసం ప్రచారం నిర్వహించారు. రాజంపేట కూటమి ఎంపీఅభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, తంబళ్లపల్లి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి గెలుపు కోసం కోసం కూటమి కార్యకర్తలు అంకిత భావంతో పని చేయాలని సూచించారు. కూటమి నేతలు పిలుపు మేరకు కూటమి నాయకులు, కార్యకర్తలు చంద్రబాబు సభకు తరలివెళ్లారు.

రాయచోటి డీఎస్పీపై ఎన్నికల సంఘం వేటు

● తక్షణమే బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఆదేశాలు

●నిందితులను కాపాడబోయి.. తానే బలై పోయాడు



రాయచోటి, మే 5(ఆంధ్రజ్యోతి): రాయచోటి డీఎస్పీ మహబూబ్ బాషాపై ఎన్నికల సంఘం వేటు వేసింది. తక్షణమే ఆ బాధ్యతల నుంచి తప్పుకుని హెడ్‌క్వార్టర్స్‌లో రిపోర్టు చేయమని ఆదివారం ఆదేశాలు జారీచేసింది. అధికారపార్టీకి చెందిన నిందితులను కాపాడబోయి.. ఎన్నికల సంఘం దెబ్బకు తానే బలైపోయాడు. పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారిన ఈ బదిలీ పూర్వాపరాలు గమనిస్తే.. ఇటీవల పీలేరు నియోజకవర్గం వాల్మీకిపురం మండలం విఠల గ్రామం వద్ద టీడీపీ ప్రచార రథాన్ని ఇద్దరు వ్యక్తులు వచ్చి పెట్రోలు పోసి కాల్చారు. ఈ సంఘటనలో డ్రైవర్ బాబాచారి స్వల్పంగా గాయపడ్డారు. ఈ సంఘటనపై పీలేరు ఎమ్మెల్యే అభ్యర్థి నల్లా కిశోర్‌కుమార్‌రెడ్డి భార్య తనూజారెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళన చేశారు. త్వరలోనే నిందితులను అరెస్టు చేస్తామనే హామీతో టీడీపీ నాయకులు ఆందోళన విరమించారు. అయతే సంఘటన జరిగి వారం రోజులు గడుస్తున్నా.. నిందితులను పోలీసులు అరెస్టు చేయలేదు. సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుల ఆచూకి సీఐ గుర్తించినా.. నిందితుల అరెస్టు చూపలేదు. దీని వెనుక వైసీపీ నాయకుల ఒత్తిడి ఉండడంతో సీఐని డీఎస్పీ మందలించినట్లు సమాచారం. ఇదే డీఎస్పీ పీలేరు మండలంలో బీసీవై పార్టీకి చెందిన ప్రచార రథాలను వైసీపీ నాయకులు దహనం చేసిన కేసులో వెంటనే స్పందించి ఏడుగురు వైసీపీ నాయకులను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించారు. అయితే వాల్మీకిపురం దగ్గర జరిగిన కేసులో నిందితులను అరెస్టు చేయలేదు. డీఎస్పీ తాత్సారం చేస్తున్నాడని టీడీపీ నాయకులు అనుమానించారు. దీనిపై రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో.. విచారించిన రాష్ట్ర ఎన్నికల సంఘం రాయచోటి డీఎస్పీపై బదిలీ వేటు వేసినట్లు తెలిసింది. అధికారపార్టీ కోసం మరో అధికారి బలయ్యాడని పలువురు పేర్కొంటున్నారు.



జగన్ నడిచిన దారి

ఇది సదుం- కలికిరి రోడ్డు. 2018లో ప్రతిపక్ష నేతగా జగన్ ఈ రోడ్డు మీదుగానే పాదయాత్ర చేశారు. సీఎం అయ్యాక రోడ్లపై తట్టెడు మట్టి పోయడాన్నే మరిచిపోయారు. కనీసం తాను నడిచిన దారినైనా బాగు చేయాలన్న ఆలోచన లేకుండా పోయింది. నాడు పాదయాత్రలో భాగంగా పుంగనూరు నియోజకవర్గంలోని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సొంత మండల మైన సదుంలో జగన్ పాదయాత్ర చేశారు. పీలేరు నియోజకవర్గం కలికిరి నుంచి పాలమంద మీదుగా సదుంకు జగన్ పాదయాత్రగా వచ్చిన రోడ్డు ఇప్పటికీ సింగల్‌రోడ్డుగానే ఉంది. అనేక ప్రాంతాల్లో గోతులమయంగా దుస్థితిలో ఉంది. చింతమాకులపల్లె, పాలమంద, రెడ్డివారిపల్లెల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉండటమే కాక చెరువుకట్టపై రోడ్డు ప్రమాదకరంగా ఉంది. కలికిరిలో సైనిక్‌స్కూల్, జేఎన్‌టీయూ, వివిధ ప్రభుత్వ విద్యాసంస్థలు, కార్యాలయాలు న్నాయి. అలాగే కలికిరి-సదుం దూరం 17 కిలోమీటర్లు ఉండటంతో ఇరుమండలాల ప్రజలకు అనేక అవసరాలు ఉంటాయి. కానీ పెద్దిరెడ్డి మంత్రి అయినా కూడా ఈరోడ్డును పట్టించుకోకపోవడంపై విమర్శలున్నాయి.

- పుంగనూరు

→ అధ్వానంగా ఉన్న సదుం-కలికిరి రోడ్డు



బాగుండావాక్కా!

'బాగుండావాక్కా.. బాగుండావా సెల్లీ, అన్నో బాగుండావా.. ఎక్కడుండేది మనం?' అంటూ క్షేమసమాచారాలు కనుక్కునే ఫోన్లు ఎక్కువైపోయాయప్పా ఇబ్బుడు. ఏందబ్బో ఇంత ప్రేమ అనుకుంటున్నారా? ఏమీ లేదు. ఎలచ్చన్లు వొచ్చేసినాయి గదా. అన్ని పార్టీల జాతకాలు బాగుండాలంటే ఇన్నేళ్లూ మరిచిపోయిన జనాలను గుర్తు పెట్టుకున్నట్లు నటించాల. అందుకే ఇదంతా రాజకీయ జీవుల పాట్లు. పార్టీలు ఇప్పటికే వార్డులవారీగా ఇన్‌ఛార్జిలను పెట్టేసి ఉండాయి. మున్సిపాలిటీ అయితే కౌన్సిలర్లు, పంచాయతీలు అయితే సర్పంచిలు, వార్డు మెంబర్లు, వీళ్లూవాళ్లూ కాకపోతే యూనిట్ ఇన్‌ఛార్జిలు. వీరికి ఓటరును పలకరించే బాధ్యతను అప్పగించేసినాయి. 'మీరేం జేస్తారో మాకు తెలీదప్పా. రేపు మీ బూత్‌లో ఓట్లు తగ్గితే పార్టీలో పుట్టగతులుండవు. ఇప్పుడే చెప్తావుండాం. అనాక మమ్మల్ని అంటే లాబంలేదు' అని గెట్టిగా వార్నింగ్ ఇచ్చేసినాయి. పల్లెల్లో అయితే ఎక్కడున్నోళ్లు అక్కడే ఉంటారు. కానీ టౌన్లల్లో అద్దెకుండే వాళ్లే ఎక్కువ. వాటిల్లో అరాకొరా వేతనాలతో బతికే బడుగు జీవులూ ఎక్కువే. ఈరోజు ఉండే ఈదిలో రేపు కనిపించని మనుషులు శానా మందే ఉంటారు. అందుకని పార్టీలు నియమించిన ఇన్‌ఛార్జిలు పొద్దన్నే ఓటర్ల జాబితా లిస్టు ముందేసుకోని ఫోన్లు కొడతా వుండారు. 'నువ్వు ఫలానా కదా. మీరు ఇప్పుడు ఎక్కడుండారు? ఇంట్లో అంతా బాగానే ఉండారు గదా. మన పార్టీకే ఓటెయ్యాల మరిసిపోబాక. మల్లీ ఇంటికొచ్చి కలస్తాంలేప్పా' అంటా అడ్రెస్‌లు, బాగోగులు కనుక్కునేదానికి మల్లుకున్నారు. రేపు 'పంపిణీలు' చేయాలన్నా ఓటర్ల అడ్రెసు తెలిసి ఉండాల గదా. అందుకన్నమాట. జనాలైతే అలా వొస్తావుండే ఫోన్ పలకరింపులకు మురిసిపోవడం లేదుకానీ, రేపు 'పంపిణీల'కోసం నన్ను గూడా గుర్తు పెట్టుకుండారు సాలు.' అని తృప్తి పడిపోతా వుండారు.


● ఇదీ సందు

- కుప్పం

'వాహన మిత్ర' అన్నారు. మూడింట ఒకటో వంతు మందికే ఏడాదికి రూ.10 వేలు ఇచ్చారు. వీరికి తెలియకుండానే.. వేర్వేరు మార్గాల్లో పది రెట్లు లాగేసుకున్నారు. ఇచ్చింది కొందరికైతే.. లాక్కుంది మాత్రం అందరి నుంచీ. ఇలా ఒకచేత్తో ఇచ్చి.. మరో చేత్తో లాగేసుకుని కూడా.. తాను ఆటో, ట్యాక్సీ యజమానులను ఉద్ధరించానంటూ ప్రతి సభలోనూ చెప్పుకోవడం సీఎం జగన్‌కే చెల్లింది. ఈ సాయం వెనుక మతలబు తెలుసుకుంటే రెక్కాడితేకాని డొక్కాడని డ్రైవర్లకూ జగన్ పెట్టిన వాతలేంటో అర్థమవుతుంది.

- చిత్తూరు సిటీ

● వాహన శత్రు





ఇచ్చింది 50 వేలు గుంజింది 5.50 లక్షలు

● వాహన మిత్ర లబ్ధిదారులకు జగన్ కుచ్చుటోపి
● నిబంధనల పేరుతో లబ్ధిదారుల కోత
● నిత్యం అధిక జరిమానాలతో వేధింపులు

ఆటోలు, ట్యాక్సీలకు బీమా, ఫిట్‌నెస్, రిపేర్ల కోసం రూ.10 వేలు ఇస్తానన్నది జగన్ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ. జిల్లాలో ఆటో, ట్యాక్సీలు సుమారు 20 వేల వరకు ఉన్నాయి. కానీ సొంత వాహనం ఉన్న వారికే పథకం వర్తిస్తుందని నిబంధన పెట్టడంతో మూడింట ఒక వంతు వారికే పథకం దక్కింది. ఎందుకంటే.. వాహన యజమానుల కంటే ఆటోలను అద్దెకు తీసుకుని నడిపేవారి సంఖ్యే ఎక్కువ. కొందరు యజమానులకు నాలుగైదు ఆటోలు కూడా ఉంటాయి. సగటున నెలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగించినవారు, మునిసిపల్ ప్రాంతాల్లో వెయ్యి చదరపు అడుగుల కంటే ఎక్కువ నివాసేతర వాణిజ్య భవనం కలిగి ఉన్నా, జీఎస్టీ కడుతున్నా, 3 ఎకరాల కంటే ఎక్కువ తడి / 10 ఎకరాల మెట్ట భూమి కలిగినవారు, కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగి, పింఛనుదారులున్నా ఈపథకానికి అనర్హులు. దీంతో వేలాదిమంది వాహన యజమానులు పథకానికి అర్హత కోల్పోయారు. జిల్లాలో 20 వేల వరకు ఆటోలు, ట్యాక్సీలు ఉండగా, ఇన్ని కోతలేసి 2019-20లో 5,879 మందిని అర్హులుగా చేర్చారు. 2020-2021లో 6,674, 2021-22లో 6,105, 2022-23 లో 6,044, 2023-24లో 6,482 మంది వాహన యజమానులకు మాత్రమే వాహనమిత్ర ద్వారా నగదు అందజేశారు. ఇలా ఈ కొందరికి ఐదేళ్లలో రూ.50 వేలను ఇచ్చిన వైసీపీ ప్రభుత్వం.. అందరి వద్దా రూ.5.50 లక్షలు వంతున లాగేసింది.

మా నుంచి లాక్కుందే ఎక్కువ

'జగన్ పాదయాత్రలో ఆటో డ్రైవర్లందరికీ డబ్బు ఇస్తానని హామీ ఇచ్చారు. ఇప్పుడు వాహన యజమానికి మాత్రమే ఇచ్చారు. ఏటా క్యాస్ట్ సర్టిఫికెట్ కావాలంటున్నారు. డ్రైవర్లకు డబ్బు ఇవ్వడానికి క్యాస్ట్ సర్టిఫికెట్‌తో ఏం పని? వాహనమిత్ర పథకానికి అప్లై చేయాలంటే ప్రతి ఏడాది ధ్రువపత్రాల కోసం చాలా కష్టపడాల్సి వస్తోంది. అలాగే ఏడాదికి రూ.10 వేలిచ్చి అనేక రకాలుగా మా వద్ద లక్షకు పైగా లాగేస్తున్నారు. పెట్రోల్, డీజల్ ధరలు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకంటే పది రూపాయలకంటే ఇక్కడ ఎక్కువగా ఉంది.'

- ఇది ఓ డ్రైవరు ఆవేదన

సాయం కొందరికి.. నష్టం అందరికీ

రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా గుంతల రోడ్లే. ఆటోలను నడపలేకపోతున్నాం. తరచూ రిపేర్లు వస్తున్నాయి. వాహనమిత్ర పథకం అందరికీ రాలేదు. కొంతమంది ఓనర్లకే వచ్చింది. డ్రైవర్లకు ఎలాంటి ఉపయోగం లేదు. ఒక్కోసారి రోజంతా కష్టపడి ఆటోకు అద్దె చెల్లించి ఖాళీ చేతులతో ఇంటికి వెళ్లాల్సి వస్తోంది. ఈ పథకం వల్ల కొంతమందికే లాభం చేకూరింది. నష్టం మాత్రం అందరికీ కలుగుతోంది.

- మరో ఆటో డ్రైవర్ బాధ ఇది.

డీజల్ రూ.2.16 లక్షలు లాగేసి..



రాష్ట్రంలో పెట్రోలు, డీజల్ ధరలు పొరుగున ఉన్న కర్ణాటకతో పోలిస్తే కనీసం రూ.12 ఎక్కువ. ఒక రోజుకు సగటున ఒక ఆటో డ్రైవర్ 10 లీటర్ల డీజల్ వినియోగిస్తారు. లీటరు మీద రూ.12 చొప్పున రోజుకు రూ.120, నెలకు రూ.3600.. ఏడాదికి రూ.43,200.. ఐదేళ్లకు రూ.2.16 లక్షలు నష్టం కలుగుతోంది. అంటే జగన్ ఈ ఐదేళ్లలో రూ.50 వేలు ఇచ్చి ఒక్క డీజల్ ద్వారానే రూ.2.16 లక్షలు లాగేసుకున్నారన్న మాట.

జరిమానా ఒక్కొక్కరిపై రూ.1.50 లక్షలు

టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆటో డ్రైవర్లకు పత్రాలు సరిగా లేకపోయినా రవాణాశాఖ అధికారులు, పోలీసులు కాస్త ఉదారంగా ఉండి హెచ్చరించి నామమాత్రపు జరిమానా వేసేవారు. జగన్ ప్రభుత్వంలో అధికారులు డ్రైవర్లను బాగా ఇబ్బంది పెట్టారు. చిన్న పొరపాటుకు కూడా భారీ జరిమానా విధించారు. వాస్తవానికి కేంద్ర ప్రభుత్వం 2020లో రవాణా నిబంధనల ఉల్లంఘనకు జరిమానాలను పెంచింది. వీటిపై ఏ రాష్ట్రమూ ముందుకు వెళ్లకపోయినా జగన్ ప్రభుత్వం మాత్రం అమలుకు ఉత్తర్వులిచ్చింది. అనేక జరిమానాల రూపంలో సగటున ఒక్కో డ్రైవర్‌కు ఏడాదికి రూ.30 వేలు పడుతోంది. ఐదేళ్లలో రూ.1.50 లక్షలవుతోంది.



జరిమానా తేడాలు అప్పుడు.. ఇప్పుడు

● టీడీపీ హయాంలో సగటున జరిమానా రూ.130కి మించేది కాదు. ఖాకీ షర్టు లేకపోయినా, సిగ్నల్ జంపింగ్, పొరపాటున రాంగ్ పార్కింగ్ చేసినా, ఆటో డ్రైవర్ పక్కన కూర్చున్నా టీడీపీ ప్రభుత్వంలో రూ.130 జరిమానా విధించేది. ఇప్పుడు జగన్ ప్రభుత్వం రూ.1350 వసూలు చేస్తున్నారు. పర్మిట్ లేకుంటే ఏకంగా రూ.10 వేలు జరిమానా విధిస్తున్నారు.



గుంతల రోడ్లతో రూ.1.80 లక్షల ఖర్చు

రహదారుల నిర్వహణకూ జగన్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. దీంతో ఈ ఐదేళ్ల రహదారులు ఛిద్రమైపోయాయి. రోడ్ల మీదున్న గుంతలు పూడ్చే పరిస్థితి కూడా లేదు. గుంతలమయమైన ఈ రోడ్లలో ఆటోలు నడుపుతుంటే టైర్లు దెబ్బతింటున్నాయి. 40 వేల కిలో మీటర్లు రావాల్సిన టైర్ల జీవితకాలం 30 వేల కిలోమీటర్లకే పడిపోతోంది. తరచూ పంచర్లవుతున్నాయి. ఇక, మూడేళ్లు రావాల్సిన బేరింగులు ఏడాదికే అరిగిపోతున్నాయి. గతంలో లీటరు డీజల్‌కు 30 కిలోమీటర్లు ఇచ్చే మైలేజీ.. అధ్వాన రహదారులతో ఇప్పుడు 25 కిలోమీటర్లకు పడిపోయింది. ఆటో నిర్వహణ ఖర్చు నెలకు సుమారు రూ.3 వేలు దాటుతోంది. ఇలా వాహనాల మరమ్మతులకు ఐదేళ్లలో రూ.1.80 లక్షలు ఖర్చవుతోంది. వాహనమిత్ర పథకం దేవుడెరుగు.. ముందు రోడ్లు బాగుచేస్తే బాగుండునని చాలామంది డ్రైవర్లు అంటున్నారు.



తాగునీటి పైపులైన్ల వద్ద నిలిచిన మురుగునీరు



● గుర్తుందా మేడం

ఇది మీ దత్తత గ్రామమే

మీరాసాహెబ్‌పాళెం.. నగరి మండల పరిధిలో వందకుపైగా ఇళ్లున్న గ్రామమిది. దీనిని మంత్రి రోజా దత్తత తీసుకున్నారు. ఇంకేముంది.. అద్భుతంగా మౌలిక వసతులు సమకూరి.. అభివృద్ధిలో జిల్లాలకే ఆదర్శంగా తమ గ్రామం నిలుస్తుందని గ్రామస్థులంతా భావించారు. సంతోషపడ్డారు. కానీ, మంత్రి దత్తత తీసుకున్నాక కేవలం రెండు సిమెంటు రోడ్లు వేశారు. వీధి దీపాలు ఏర్పాటు చేశారంతే. మిగతా వసతులు కల్పించలేదు. ముఖ్యంగా పారిశుధ్యం అధ్వానంగా ఉంది. దెబ్బతిన్న కాలువకు తోడు.. చెత్తాచెదారం చేరి మురుగు కదలడంలేదు. దీంతో దుర్గంధం నెలకొంది. దోమల బెడద ఎక్కువైంది. గ్రామంలోకి వెళ్లే సిమెంటు రోడ్డు పక్కన మురుగునీరు చేరిపోయి ఉంది. ఇలా కనీస వసతుల్లేక వీరంతా సతమతమవుతున్నారు. మరోవైపు ఈ గ్రామంలోని 52 మందికి జగనన్న కాలనీలో పక్కాగృహాలను మంజూరు చేశారు. అందులో 51 ఇళ్లను కాంట్రాక్టర్లు.. ఒక ఇంటిని లబ్ధిదారే నిర్మించుకున్నారు. ప్రభుత్వం పక్కా గృహానికి మంజూరు చేసిన 1.80 లక్షలకు సిమెంటు రాళ్లతో గోడలు కట్టి మోల్డింగు వరకు వేసి వదిలేశారు. ఆ డబ్బు అంత వరకే వస్తుందని ఆపై పూతపని, ఇతర పనులను లబ్ధిదారులే చేసుకోవాలని కాంట్రాక్టర్లు చెప్పారట. దీంతో కొందరు అప్పు చేసి ఇళ్లను పూర్తి చేసుకున్నారు. మిగిలిన వారు అలాగే వదిలేశారు. 15 మందికిపైగా ఆ కాలనీలో నివాసం ఉంటున్నారు. కనీసం రోడ్డుకూడా ఇప్పటికీ ప్రభుత్వం వేయలేదు. తాను దత్తత తీసుకున్న గ్రామంలోని వారికి ఇచ్చిన కాలనీలో మౌలిక వసతుల విషయంలోనూ మంత్రి రోజా చొరవ తీసుకోకపోవడం గమనార్హం. ఇక, తాగునీటి పైపులైన్లకు కొళాయిలు అమర్చలేదు. పైపులతో నీటిని పట్టుకుంటున్నారు. ఇక్కడి సమస్యలను ఎవరికైనా చెప్పాలన్నా స్థానికులు భయపడే పరిస్థితి. ఈ విషయం వాళ్లకు తెలిస్తే తమకు ఇబ్బంది అంటూ సమస్యలు చెప్పడానికి వారంతా వెనకడుగు వేస్తున్నారు. అన్నా ఏమీ అనుకోవద్దు అంటూ వెళ్లిపోతున్నారు.

- నగరి





దెబ్బతిన్న కాలువ, చెత్తాచెదారంతో ఆగిన మురుగుతో దుర్గంధం - కొళాయిలు అమర్చక పైపులతోనే తాగునీటి సరఫరా

15 ఏళ్ల కిందట ఆవిర్భావం

మూడు నియోజకవర్గాల్లోని ఆరు మండలాల కలయికతో 15 ఏళ్ల కిందట గంగాధరనెల్లూరు (ఎస్సీ రిజర్వు) నియోజకవర్గం ఏర్పాటైంది. ఒకప్పుడు గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పెనుమూరు, గుడిపాల., చిత్తూరు మండలంలోని కొన్ని పంచాయతీలు కలిపి వేపంజేరి నియోజకవర్గంగా ఉండేది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా వేపంజేరి రద్దయింది. అందులోని మండలాలను కొత్తగా ఏర్పాటైన గంగాధరనెల్లూరు, పూతలపట్టులో కలిపారు. అలా.. వేపంజేరి నియోజకవర్గంలోని గంగాధరనెల్లూరు, పెనుమూరు.. పుత్తూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం, పాలసముద్రం, శ్రీరంగరాజుపురం.. నగరి నియోజకవర్గంలోని కార్వేటినగరం మండలాలతో గంగాధరనెల్లూరు నియోజకవర్గం ఏర్పాటైంది.

సంవత్సరం	ఎమ్మెల్యేలు	పార్టీ
2009	గుమ్మడి కుతూహలమ్మ	కాంగ్రెస్
2014	కె.నారాయణస్వామి	వైసీపీ
2019	కె.నారాయణస్వామి	వైసీపీ

ఎన్నికలు జరిగింది: మూడుసార్లు. కాంగ్రెస్, రెండుసార్లు వైసీపీ అభ్యర్థులు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఇప్పటి వరకు తెలుగుదేశం ప్రాతినిథ్యం లేదిక్కడ.

విశేషాలు

● మొదటి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ నుంచి గెలుపొందిన కుతూహలమ్మ, రెండో ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేశారు.
● రెండుసార్లు గెలిచి.. డిప్యూటీ సీఎంగా ఉన్న నారాయణస్వామి మూడోసారి పోటీలో లేరు. ఆయన కుమార్తె బరిలో ఉన్నారు
● మూడు ఎన్నికల్లోనూ టీడీపీ తరఫున అభ్యర్థులను మారుస్తూ వచ్చారు. ఈసారి ఎలాగైనా గెలవాలన్న పట్టుదలతో ఉన్న టీడీపీ.. డాక్టర్ థామస్‌ను అభ్యర్థిగా నిలిపింది.

● గంగాధరనెల్లూరు చరిత్ర

మొత్తం ఓటర్లు: 2,04,669
పురుషులు: 1,01,697
మహిళలు: 1,02,966
ఇతరులు: ఆరుగురు

- వెదురుకుప్పం/జీడీనెల్లూరు

